కౌటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...

నల్లగొండ వార్త






నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 4, నవంబర్ 2023 16 పేజీలు




# వేడెక్కిన నల్లగొండ రాజకీయాలు

- కొనసాగుతున్న ప్రచారం
- ఖరారు కాని బిఎస్‌పి, సిపిఎం అభ్యర్థులు



**ప్రభాతవార్త సూర్యాపేట:** నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో నల్లగొండ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. ఆయా పార్టీల అభ్యర్థులు పోరుకు సన్నద్ధమైయ్యారు. ప్రచార రథాలతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్‌పి, సిపిఎం ఇంకా అభ్యర్థులను ప్రకటించలేదు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు మాత్రం ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులతో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. 1999, 2004, 2009, 2014లో వరుసగా నాలుగుసార్లు నల్లగొండ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో ఐటీశాఖ మంత్రిగా పనిచేశారు. 2019లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి ఎంపీగా గెలుపొందారు. 2లో...






## అన్నదాత కొంపముంచిన

# అకాల వర్షం

- చేతికొచ్చిన పంట నేలపాలు
- నేలకొరిగిన వేలాది ఎకరాల వరిపంట



***గరిడేపల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త :*** అకారణంగా వచ్చిన అకాల వర్షం అన్నదాతల కొంప ముంచింది...రెండు మూడురోజుల్లో పంటలు కోసుకుందామనుకున్న రైతుల అనుకోకుండ వచ్చిన వర్షం రైతుల నోట్లో మట్టి కొటింది. గరిడేపల్లి మండలంలోని కుతుబిషాపురం, గడ్డిపల్లి, మర్రికుంట, ఎర్రకుంట, పొనుగోడు, రామచంద్రాపురం, మల్లయ్యగూడెం, కోదండరామపురం, గరిడేపల్లి శివారులో కొంతభాగం గురువారం రా త్రి కురిసిన వ ర్షం చేతికొచ్చిన పంటను నాశనం చేసింది. ఊహించనివిధంగా వచ్చిన వర్షంతో పంటనష్టపోయిన రైతులు లబోదిబోమంటున్నారు. ఉదయాన్నే లేచి పొలం వద్దకు వెళ్లిన రైతులు రెండురోజుల్లో కోయిద్దామనుకున్న పంట నేలకొరిగి ఉండటంతో సన్నచిన్నకారు రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. 2లో...

# జిల్లాలో తొలిరోజు మూడు నామినేషన్లు




**ప్రభాతవార్త సూర్యాపేట :** జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాలలో ప్రజావాణి పార్టీ నుండి లింగిడి వెంకటేశ్వర్లు నామినేషన్ దాఖలు చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఎంసిపిఐ అభ్యర్థి ఏదుల వీరపాపయ్య నామినేషన్ వేశారు. తొలిరోజు జిల్లాలో మూడు నామినేషన్లు మాత్రమే దాఖలు అయినట్లు కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి నామినేషన్లు దాఖలు కాలేదు. ఎన్నికలు నియమావళిని పాటిస్తూ సహకరించాలని కలెక్టర్ కోరారు. సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో చెక్‌పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచారు. ప్రతి వాహనాన్ని పరిశీలించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే సూచించారు. 2లో...

## వేడెక్కిన నల్లగొండ రాజకీయాలు

మొదటి పేజీ తరువాయి

సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతి అక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేస్తున్నారు. తమను గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఐదవసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి 2014లో ఎమ్మెల్యేగా పోటీచేసి ఓటమి పాలైయ్యారు. 2018లో కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై గెలుపొందారు. తిరిగి మూడవ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు పార్టీ మెనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. మొదటి విడత ప్రచారాన్ని పూర్తిగావించిన భూపాల్‌రెడ్డి రెండవ విడత ప్రచారంలో తలమునకలైయ్యారు. బిజెపి నుండి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ మొదటి సారిగా పోటీలో నిలబడి తన అదృష్టాన్ని పరిక్షించుకోనున్నారు. ఏబివిపి విద్యార్థి సంఘంలో పనిచేసి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. నల్లగొండ జడ్పీటిసిగా పోటీ చేశారు. ప్రస్తుతం బిజెపి నుండి ఎన్నికల బరిలోకి దిగిన శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల్లో గెలుపొందేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ బిసి ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. బిసిలను ఐక్యం చేస్తూ గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. సిపిఎం, బిఎస్‌పిలు మాత్రం అభ్యర్థులను ప్రకటించలేదు. ఒక్కటి, రెండు రోజుల్లో బలమైన అభ్యర్థులను ప్రకటించనున్నారు. నల్లగొండ నియోజకవర్గం 1952 సంవత్సరంలో ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు 12సార్లు రెడ్డి సామాజిక వర్గం, రెండుసార్లు బ్రాహ్మణ సామాజిక వర్గం, ఒక్కసారి గౌడ సామాజికవర్గం, ఎస్‌సి, కమ్మ సామాజిక వర్గాలు ఒక్కొక్కసారి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. నల్లగొండ నియోజకవర్గంలో కాంగ్రెస్, కాంగ్రెస్(ఐ)లు కలిపి ఏడుసార్లు, తెలుగుదేశం పార్టీ మూడు పర్యాయాలు గెలుపొందారు. పిడిఎఫ్ రెండు, బిఆర్ఎస్ ఒక్కసారి, వామపక్షాలు ఒక్కసారి, ఇండిపెండెంట్ అభ్యర్థి ఒక్కసారి గెలుపొందారు. నల్లగొండ నియోజకవర్గంలో కనగల్లు, తిప్పర్తి, మాడ్గులపల్లి, నల్లగొండ మండలాలు ఉన్నాయి. 1,16,487మంది పురుష ఓటర్లు, 1,21,326మంది మహిళ ఓటర్లు, 53మంది థర్డ్ జెండర్‌లు, మొత్తం ఓటర్లు 2,37,866మంది ఉన్నారు. ఓటర్లు ఎవ్వరిని ఆశీర్వదిస్తారో డిసెంబర్ 3న తెలియనుంది. ఈ మేరకు అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేస్తూ ప్రజలకు హామీలు ఇస్తూ ఎన్నికల ప్రచారం దూసుకుపోతున్నారు.

# నాన్చుడి ధోరణి నచ్చకనే ఒంటరి పోరు




### సిపిఎం, సిపిఐ కలిసి 40 స్థానాల్లో పోటీ..బిఆర్ఎస్, బిజెపి పార్టీలనే ఓడించాలి

### -సిపిఎం కేంద్రకమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు

**మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త :** అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇష్టం లేదని, అందుకే పొత్తుల విషయంలో నాన్చుడి దోరణి అవలంభిస్తుందని, అందుకే ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిఎన్ఆర్ గార్డెన్స్‌లో సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలను ఓడించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇండియా కూటమిలో ఉండి మతోన్మాద అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించాలని ప్రజా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కలిసి రావాలని కాంగ్రెస్ పార్టీ తమతో సంప్రదింపులు జరిపిందని, సీట్ల సర్దుబాటు విషయంలో కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఒప్పుకున్న రెండు సీట్లు కూడా ఇవ్వకుండా జాప్యం చేయడంతో ఒంటరిగా పోటీ చేసేందుకు రాష్ట్ర కమిటి నిర్ణయించిందన్నారు.దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించాలంటే కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని చెప్పారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి రావాలని చిత్తశుద్ధి ఉంటే అందరిని కలుపుకపోయే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కొందరు కమ్యూనిస్టు పార్టీలపై అవమానకరంగా మాట్లాడుతున్నారని, అలా మాట్లాడితే భవిష్యత్తులో ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాన్చుడి దోరణి వలన ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామన్నారు. ఇప్పటికే 17 స్థానాలను గుర్తించామని ఇంకా మూడు స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సిపిఐ పార్టీ కూడా కలిసి వస్తుందని ఆశిస్తున్నామని, ఇరు పార్టీలు కలిసి రాష్ట్రంలో సుమారు 40 స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, లక్ష్మీనారాయణ, నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, మహమ్మద్ హాషం, డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీస్, రవినాయక్, పాండు, మంగారెడ్డి, పరుశురాములు, వరలక్ష్మి, వినోద్‌నాయక్, ఎండి అంజాద్, ఖమ్మంపాటి శంకర్, కుర్రా సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి ఆగని వలస పర్వం

### చేరికలతో జోరు మీదున్న కాంగ్రెస్

### వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలాల నుండి భారీ చేరికలు

**వలిగొండ ప్రభాతవార్త:** భువనగిరి కాంగ్రెస్ చేరికలతో జోరు ఊపందుకుంది. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. అధికార పార్టీ మీద అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీలకు ఆకర్షితులై కారుని వదిలి హస్తం గూటికి చేరుతున్నారు. శుక్రవారం వలిగొండ, భువనగిరి, బీబీనగర్ మండలాల నుండి భారీ సంఖ్యలో చేరికలు జరిగాయి. వారందరికీ కుంభ అనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బీఆర్ఎస్‌ని నమ్మే పరిస్థితి లేదని వారంతా మార్పు కోరుకుంటూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఇక భువనగిరి గడ్డ మీద ఎగిరేది కాంగ్రెస్ జెండాయేనని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి మండలం బస్వాపురం గ్రామం నుండి బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ ఉడుత నరేష్, అనితతో పాటు 30 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ చేరారు. భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామం నుండి 30 మంది కాంగ్రెస్‌లో చేరారు. వలిగొండ రెండవ ఎంపీటీసీ యశోద కొమురయ్య ఆధ్వర్యంలో జిట్టా యువసేన సభ్యులు 30 మంది కాంగ్రెస్‌లో చేరారు. బీబీనగర్ మండలం మాధారం గ్రామ ఎంపీటీసీ జిట్టా రజిత అమరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మాధాడి దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో 20 మంది నాయకులు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరారు. వలిగొండ మొదటి వార్డు 40 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరారు. వారంతా కుంభం అనిల్‌కుమార్ గెలుపుకై కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత కొంపముంచిన అకాల వర్షం

మొదటి పేజీ తరువాయి

ఎకరానికి సుమారు 25వేల వరకు పెట్టుబడి పెట్టి పంటవేసుకుంటే మొన్నటి వరకు నీటికోసం అనేక ఇబ్బందులు పడి చివరకు పంట చేతికొచ్చే సమయంలో మాయదారి వాన తమ పంటలను మంటకలిపిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు నేలకొరిగిన పంటను కోయాలంటే ఖర్చు తడిసి మోపెడవుతుందని, ఒకవేళ ఖర్చు పెట్టి కొయిస్తే కనీసం పెట్టు బడులైనా వస్తాయో రావో అని రైతులు ఆందోళన చెందుతన్నారు. మండలంలోని కుతుబిషాపురం నుంచి మొదలుకొని కోదండరాం పురం గ్రామశివారు వరకు వేలాది ఎకరాల నేలకొరిగాయని, సుమారు 3వేల ఎకరాల వరకు పంటలు నెలకొరిగి ఉంటాయని అంచనా వేస్తున్నారు. నేల కొరిగిన పంటపొలాల్లో కొన్ని రెండుమూడురోజుల్లో పంటలు కోయటానికి సిద్ధంగా ఉండగా, మిగిలిన పొలాలు వారంరోజుల్లో కోయటానికి సిద్ధంగా ఉన్నాయి. నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరు తున్నారు.

### చేతికొచ్చిన పంట నేలపాలయ్యింది - వెన్న రవీందర్‌రెడ్డి సర్పంచు



అనుకోకుండ వచ్చిన వర్షం పంటను ఆగం ఆగం చేసిందని గరిడేపల్లి మండలం కోదండరామపురం సర్పంచు వెన్నె రవీందర్‌రెడ్డి అ న్నారు. కొద్దిసేపట్లోనే మబ్బులు పట్టి కురిసిన భారీ వర్షం రైతుల ఇంట కన్నీరు మిగిల్చిందన్నారు. తీరా వంటలు కోసే సమయంలో వర్షం పడటంతో బలంగా ఉన్న వరి మొక్క నేలకొరిగింది. దీంతో గింజ వర్షపు నీటిలో రాత్రంత ఉండటంతో పంట నష్టం తీవ్రంగా ఉంటుందన్నారు. ఒక్క కోదండరాంపురం గ్రామ పరిధిలోనే సుమారు నాలుగువందల ఎకరాలకు పైగా పంట నేలకొరిగిందన్నారు. అకాలవర్షం చిన్న రైతులకు బాధను మిగిల్చిందన్నారు.

### మాయదారి వాన పంటను మంట కలిపింది : రైతు సుందరి బసవయ్య



మాయమాయగా వచ్చిన వాన చేతికొచ్చిన పంటను మంట కలిపిందని పొనుగోడుకు చెందిన రైతు సుందరి బసవయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పొనుగోడు శివారులో అకాల వర్షం కారణంగా వందల మంది రైతుల పంట నాశనం అయ్యిందన్నారు. తాను వేసిన పది ఎకరాల వంట నేలకొరిగిందని తెలిపారు. ఖరీఫ్‌కు సాగు నీరు రాకపోయినప్పటికి బోర్ల ఆధారంగా కరెంటు సహాయంతో పంటలు కష్టపడి పండించామని, చివరి సమయంలో నీరందకపోతే ప్రభుత్వం కరుణించి సాగర్ నీటిని విడుదల చేసి రక్షించిందని, కాని ప్రభు త్వం కనికరించినా వరుణుడు కరుణించలేదని వాపోయారు. రెండురోజుల్లో పంటను కోసేందుకు వరికోత మిషన్ కూడా మాట్లాడుకున్నానని తీరా ఒక్క రాత్రి అరగంటసేపు కురిసిన అకాల వర్షంతో ఆశలన్నీ ఆవిరైపోయాయని తెలిపారు. రైతుల పరిస్థితి ఎప్పుడు కూడ అగమ్యగోచరంగానే ఉంటుందని, పంట వేసిన దగ్గర నుంచి చేతికొచ్చేవరకు ఆందోళన తప్పదని తెలిపారు.

## జిల్లాలో తొలిరోజు మూడు నామినేషన్లు

మొదటి పేజీ తరువాయి

గురువారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు నియమించిన ఎస్‌ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వీఎస్‌టి బృందాలు, పోలీస్ బృందాలతో వ్యయ ఖర్చులపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగా తరలించే నగదు, మద్యం, బంగారం, వెండి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవాలని సూచించారు. రోజువారి నివేదికలు అందించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిఘా పటిష్టంగా ఉండాలన్నారు. వాహనాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఎన్నికల నియ మావళిని పక్బద్భందీగా అమలు చేయాలన్నారు. ఇదిలా ఉండగా నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఆయా కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ రాహుల్‌హెగ్డే నియోజకవర్గాల వారీగా పోలీస్ నోడల్ అధికారులను నియమించారు. 100మీటర్ల పరిధిలోకి ఎవరు రాకుండా పూర్తి బారికేడింగ్ పటిష్ఠ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, సూర్యాపేటకు డిఎస్పీ నాగభూషణం, కోదాడ, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు డిఎస్పీలు ప్రకాష్, రవిలు నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. వాహనాలను నామినేషన్ కేంద్రాల లోపలికి అనుమతించలేదు. సిసి కెమరాలను ఏర్పాటు చేశారు. పారామిలటరీ బలగాలను నియమించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ రాహుల్‌హెగ్డే తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.

# మునుగోడులో బిజెపి జెండా ఎగురడం ఖాయం : మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో మునుగోడు గడ్డపై బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. బిజెపిలో చేరిన చెల్లమల్ల కృష్ణారెడ్డి తొలి సారిగా చౌటుప్పల్‌కు వచ్చిన సందర్భంగా శుక్రవారం శ్రీ ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ప్రచార వాహనానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భారీ మోటార్ సైకిల్ ర్యాలీగా చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలోని క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. చౌటుప్పల్‌లో మోటార్ సైకిల్ ర్యాలీకి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ పూల దండతో మనోహర్‌రెడ్డి, కృష్ణారెడ్డిలను సత్కరించారు. అనతంరం క్యాంపు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపుతోనే తెలంగాణ, మునుగోడు మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బూర నర్స య్యగౌడ్, తాను స్వయంగా కృష్ణారెడ్డిని పార్టీలోకి ఆహ్వా నించామన్నారు. ఈ ఎన్నికల్లో కృష్ణారెడ్డిని అభ్యర్థిగా అధిష్టానం త్వరలోనే



ప్రకటించ బోతుందన్నారు. భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో దోనూరి వీరారెడ్డి, దూడల భిక్షం, రామనగోని శంకర్, పోలోజు శ్రీధర్‌బాబు, వెంకటేశం, భిక్షమాచారి తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

పెద్దఅడిశర్లపల్లి,నవంబర్03,ప్రభాతవార్త:

రానున్న అసె ంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మోజార్టీతో గెలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, శుక్రవారం నాడు మండలంలోని ఘట్ నెమలిపురం గ్రామపంచాయతీ సర్పంచ్ మేడి వెంకటయ్య, ఉపసర్పంచ్ పుష్పలతవెంకట్ వార్డునెంబర్లు సైదులు, ఎల్లేష్, రామాంజ నేయులు, ముత్యాలు, రాజు, వెంకయ్య, కొండల్, నరేష్, నరేందర్‌లతోపాటు గ్రామంలో నుంచి సుమా రుగా 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పరిషత్



ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభరాణీఏ.విరెడ్డి అద్యర్యంలో మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది,ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది,ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఒక్కసారి అధికారంలోకి రావాలని తల్లి సోనియాగాంధీకి తెలంగాణ లో గెలిచి బహుమానంగా ఇవ్వాలని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగనే ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అములు చేస్తేందని కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అనా న్నరు.

# నేడు కీతవారిగూడెంలో జీవధ్వజ శిఖర ప్రతిష్ట మహోత్సహం

గరిడేపల్లి,నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాయంలో శనివారం జీవధ్వజ శిఖర ప్రతిష్ఠా మహోత్స హం జరగు తుందని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. దీనిలో భాగంగా రెండు రోజులుగా గ్రామంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. గ్రామ శివారులో ఉంచిన ప్రతిష్ఠ చేసే దేవతామూర్తుల విగ్రహాలకు జలాధివాసంలో భాగంగా 1008 బిందెలతో జలాభిషేకం గ్రామస్తులు నిర్వహించారు. గ్రామ స్తులచే శ్రీలక్ష్మిగణపతి, నవగ్రహా, వాస్తు, సుదర్శన, శ్రీరుద్ర, పంచసూక్త మన్యుసూక్త హోమాలను వేదపండితులు, ఆలయ అర్చకులు నిర్వహించారు.



# మిమి క్రాఫ్ట్స్‌ను సందర్శించిన అమెరికా దేశీయులు

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని మిమి క్రాఫ్ట్స ను శుక్రవారం అమెరికా దేశానికి చెందిన ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా హస్త కళ వస్త్రాలను పరిశీలించారు. కళాకారుల పనితనంను పరిశీలించి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫ్యాషన్ డిజైనర్ కె.కృష్ణ మూర్తి హస్త కళా డిజైన్‌లపై ప్రతినిధులకు వివరించారు. అనంతరం కొయ్యలగూడెంలోని ప్రకృతి రంగులు అద్దే విధానాన్ని, మగ్గం పై వస్త్రం తయారు చేయడాన్ని చేనేత కళాకారుడు దుద య్యల శంకర్ ఇంటిని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విదేశీ ప్రతినిధులు ఇవియా, టాడ్, మెండెం, పిష్కర్ తదితరులున్నారు.

# మొదటిరోజు నామినేషన్ దాఖలు చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్

నల్లగొండ అర్బన్, నవంబర్ 03, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ సోదరుడు పిల్లి రామకృష్ణయాదవ్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగిరాము శుక్రవారం పట్టణం లోని ఆర్‌డిఓ కార్యాలయంలో మొదటి రోజు మొదటి నామినేషన్




పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి సమర్పించారు. ఈసందర్భంగా నాయకులు పిల్లి కృష్ణంరాజు యాదవ్,పరంగి రాములు మాట్లాడుతూ ఆల్ ఇండియా పార్వర్డ్ పార్టీ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున బంపర్ మెజార్టీతో గెలుస్తుందని దానికి నియోజకవర్గ ప్రజలు భారీగా మద్దతు తెలిపి సహకరిస్తున్నారని అన్నారు. పిల్లి రామరాజు యాదవ్ నాయకత్వాన్ని సేవలు బలపరుస్తూ వారి విజయాన్ని ప్రజలు ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో బోయినపల్లి ఎంపిటిసిమారెడ్ల సరస్వతి, సుధాకర్‌రెడ్డి, మధు, పందుల సైదులు, జాన్‌రెడ్డి, ఆర్‌కెఎస్ టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాఘవాపురంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

బీబీనగర్, నవంబర్ 3 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడప గడప ప్రచారాన్ని శుక్రవారం ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా డిసిసి నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్శి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించడంతో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తూ భువనగిరిని మరింత అభివృద్ధికి నోచుకోవడం జరుగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన నలుగురు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు

బీబీనగర్, నవంబర్ 3 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే కఠిన చర్యలు తప్పవని డిఇఓ నారాయణరెడ్డి హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల పనితీరును పరిశీలించేందుకు శుక్రవారం ముగ్దుంపల్లి గ్రామం లోని జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీ లించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉండటం, దీనిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోవడం, పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, ఎలాంటి అనుమతులు లేకుండా నలుగురు ఉపాధ్యాయులు పాఠశాలకు హాజరు కాకపోవడం పట్ల వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# ఉరి వేసుకుని గృహిణి ఆత్మహత్య

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని విద్యానగర్‌లో నివాసం ఉంటున్న పాశం రాంనర్సింహారెడ్డి భార్య పాశం కల్పన(35) ఇంట్లో చీరెతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గత రెండు స.రాలుగా విద్యానగర్‌లో నివాసం ఉంటున్నారు. మృతురాలు ట్రైలర్‌గా, ఆమె భర్త పరిశ్రమలో ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవారు. మృతురాలికి ఒక కుమారుడు కలరు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఇన్స్‌పెక్టర్ దేవేందర్ తెలిపారు.



# స్థిరాస్తి విక్రయాల్లో నమ్మించి మోసగించిన వ్యక్తికి ఆరు మాసాలు జైలు శిక్ష

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెంకు చెందిన పంతంగి లక్ష్మీనర్సింహారావు తన పేర లేని భూమిని గత 2015లో హయత్ నగర్‌కు చెందిన వేణుగోపాల్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిలను నమ్మించి మూడు ఎకరాల భూమిని రూ.66 లక్షలకు విక్రయించి మోసగించిన కేసులో లక్ష్మీ నర్సింహారావుకు శు క్రవారం చౌటుప్పల్ జ్యూడి షియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి పి.మహతి వైష్ణవి రూ.5 వేల జరిమానాతో పాటు ఆరు నెలల జైలు శిక్ష విధించినట్లు పోలీస్ ఇన్స్‌పెక్టర్ ఎస్.దేవేందర్ తెలిపారు.



# కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలి





–ముచ్చర్ల యాదగిరి

చింతపల్లి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గల ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి కార్యకర్తలకు సూచించారు. చింతపల్లి మండల కేంద్రంలోని సాయి రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ముచ్చర్ల యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. మొదట గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్, టీడీపీ నుండి 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నేనావత్ బాలు నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీటీసీ సదానందం, సలీం, జహంగీర్, కాసారపు శ్రీను, రియాజ్, అబ్బాస్, నర్సింహా, అక్బర్, గోవింద్ రవి, పాల్వాయి నిరంజన్, గిరి, రాధకిషన్, కందుల నాగయ్య, కంచుకట్ల ప్రసాద్, చెట్టపల్లి హరి ప్రసాద్, నెల్వలపల్లి ఉపసర్పంచ్ పాలగోని శారదా వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీల్లో ఎన్ఆర్ఎస్ కాలేజ్ విద్యార్థి ప్రతిభ

కోదాడ రూరల్ ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ జూనియర్ కాలేజి విద్యార్థి కే. చరణ్ జాతీయ స్థాయి పోటీలలో మూడవ బహుమతి సాధించినట్లు కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ వేణుగోపాల్, కరస్పాడెంట్ వై. నాగేశ్వరరావులు శుక్రవారం తెలిపారు. తమిళనాడులోని దుండిగల్ జిల్లాలోని వేదసుందరం పట్టణంలో అక్టోబర్ 27 నుండి 29వరకు జరిగిన 7వ నేషనల్ ఫస్ట్‌బాల్ పోటీలలో పల్గొన్న చరణ్ మంచి ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించనట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొన్న చరణ్ మంచి ప్రతిభ కనబరిచి మూడవ బహుమతి సాధించినట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొన్న టీమ్‌కు చరణ్ కెప్టెన్‌గా వ్యవహరించాడు. తమ కళాశాలకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి పోటీల్లో బహుమతి సాధిచడం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కాలేజ్‌లో జరిగిన కార్యక్రమంలో చరణ్‌ను కాలేజ్ చైర్మన్ వద్దే రాజేష్ చౌదరి, డైరెకర్ యారమాసు మనోహర్ రెడ్డి, కాలేజ్ చైర్మన్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ వేణుగోపాల్, లెక్చరర్లు జీవీ రాయుడు తదితరులు అభినందించారు.



## వైల్డ్ విస్డం క్విజ్‌లో ప్రతిభ చూపిన కోదాడ విద్యార్థులు


కోదాడ రూరల్ ప్రభాతవార్త:



వన్యప్రాణుల సంరక్షణ ధ్యేయంగా ఏర్పడిన సంస్థ డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ (వరల్డ్ వైడ్ ఫౌండ్ ఫర్ నేచర్) ఇది అంతర్జాతీయ సంస్థ. పాఠశాల స్థాయి విద్యార్థులకు వన్యప్రాణులకు, పర్యావరణం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రపంచ వ్యాపితంగా ఈ క్విజ్‌ను డబ్ల్యూ డబ్ల్యూఎఫ్ సంస్థ నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా శుక్రవారం హిమాయత్ నగర్ నందలి ఆక్స్‌ఫర్డ్ పాఠశాల ఆడిటోరియం హైదరాబాద్ నందు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి ఫైనల్ క్విజ్‌ను నిర్వహించారు. దీనికి 37వ పాఠశాలలు హాజరయ్యాయి. ప్రముఖ క్విజ్ మాస్టర్ శ్రీరాం రెడ్డి ఈ క్విజ్‌ను నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు తొమ్మిదో విద్యార్థ తరగతి సిరికొండ జీవన్ చందు ఏడవ తరగతి శాశ్వత్ చౌదరి ప్రతిభ కనబరిచి నాల్గవ స్థానం సాధించారు. వీరికి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ హైదరాబాద్ శాఖ వైస్ చైర్మన్ ప్రార్థన సర్టిపికెట్, బహుమతులను అందించడం జరిగింది. ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

## నల్లగొండలో మొదటిరోజు రెండు నామినేషన్ దాఖలు

నల్లగొండ అర్బన్, నవంబర్ 03, ప్రభాతవార్త:




జిల్లాలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. నల్లగొండ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థుల నుండి నామినేషన్ దాఖల స్వీకరణకు నల్లగొండ ఆర్‌డిఓ కార్యాలయంలో మొదటి రోజు శుక్రవారం ఇరువురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉన్న గడువు సమయం ముగిసే వరకు ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు నామినేషన్ వేశారని ఆర్‌డిఓ రవి తెలిపారు. ఇండిపెండెంట్లు మారం వెంకట్‌రెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ నుండి పిల్లి రామరాజు యాదవ్ తరపున తన సోదరుడు పిల్లి కృష్ణంరాజు యాదవ్ మొదటి నామినేషన్ దాఖలు చేశారు.







## కాంగ్రెస్ గ్యారెంటీలపై ఇంటింటి ప్రచారం

నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలపై మండలంలోని శ్రీరంగాపురం, చెన్నకేశవాపురం గ్రామాలల్లో శుక్రవారం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తప్పనిసరిగా గ్యారెంటీ కార్డులను అమలు చేయనున్నట్లు నాయకులు తెలిపారు. ఇంటింటి తిరుగుతూ ప్రచారం చేశారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు అనుకూల పవనాలు వీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోవింద్, పుల్లయ్య, అనంతుల ఉపేందర్, ప్రసాద్, నాగరాజు, సత్యం, శ్రీను, వీరబాబు, రాంబాబు, సుబ్బారావు, అర్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుల సంతాపం

నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:



మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ ముసుకు వెంకయ్య మృతి చెందడంతో శుక్రవారం సిపిఎం నాయకులు సంతాపం తెలిపారు. మృతుడు పార్థీవదేహంపై జెండా కప్పి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి పార్టీకి తీరనిలోటు అన్నారు. మొదటి నుంచి సిపిఎంలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శ్రీనివాస్, యాలాద్రి నగేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందాలకు చేయూతగా దినేష్ ఫౌండేషన్

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి తనయుడు దినేష్ రెడ్డి సంస్మరణలో ఏర్పాటు చేసిన రేగట్టె దినేష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా మండలంలోని చెర్వుగట్టు గ్రామంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ జీవనం గడుపుతున్న కోలాట బృందాలకు చేయూతగా మహిళా సభ్యులకు చీరలు మరియు గజ్జలను శుక్రవారం గ్రామ సర్పంచ్ మల్గ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన మల్లికార్జున్ రెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మూసి ప్రక్షాళన చేస్తానని హామీ

<u>*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*</u>

శుక్రవారం పోచంపల్లి పట్టణ కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయాన్ని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి ప్రారంభించారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొని, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ఐటీ పరిశ్రమను నెలకొల్పుతానని తద్వారా ముప్పై వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని, భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కట్టిస్తానని, రుద్రవెల్లి, ఇందిర్యాల, సంగెం గ్రామాలలో వంతెనల నిర్మాణాలను పూర్తి చేస్తానని, మూసి నదీ ప్రక్షాళన(శుద్ధి) చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. పోచంపల్లి హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం దగ్గరగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం ప్రభుత్వం చేసిందేమీ లేదని, ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఆలోచన చెయ్యకుండా సిసి రోడ్లు, డ్రైనేజీలతో అభివృద్ధి అయిందనడం సిగ్గుచేటని, నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎంత మందికి ఇచ్చారో చెప్పాలని, స్వప్రయోజనాలకోసం కాకుండా ప్రజల



కోసం పని చేసే నాయకుణ్ణి ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలో బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తాయి అన్నారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డోర్నాల సత్యం, మండల అధ్యక్షుడు చోక్కా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, చేనేత సెల్ రాష్ట్ర నాయకులు ఎన్నం శివకుమార్, చింతల రామకృష్ణ, రాచకొండ కృష్ణ, ఏలే శ్రీనివాస్, గంజి బస్వ లింగం, తండ రమేష్, నోముల గణేష్, కోంతం శివ, సుశీలమ్మ, ఆండాళ్, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో వృద్ధునికి తీవ్ర గాయాలు

<u>*వలిగొండ ప్రభాతవార్త:*</u>



మండలంలోని దుప్పల్లి గ్రామానికి చెందిన బొమ్మగాని అబ్బయ్య తన వ్యవసాయం పొలం వద్ద వరి చేనులో పనిచేస్తుండగా ఒక్కసారిగా కోతుల గుంపు వరి చేనులోకి వచ్చి అతనిపై దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంకు ఫోన్, ప్రథమ చికిత్స అనంతరం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

<u>*వలిగొండ ప్రభాతవార్త:*</u>



ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని రామన్నపేట సీఐ మోతిరామ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రాచకొండ కమిషనర్ డిఎస్ చోహన్ ఆదేశాల మేరకు సిఐ మోతీరాం ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పట్టణంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఖిలానగర్, ప్రధాన కూడలిలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జుపుకోవాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్, మోత్కూర్ ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఆత్మకూర్ ఎస్ఐ నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

<u>*త్రిపురారం,3నవంబర్,ప్రభాతవార్త:*</u>

మండలంలోని బొర్రాయిపాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, భాస్కర్‌ల తండ్రి కత్తి ఎల్లయ్య శుక్రవారం మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్, ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డిలతో కలిసి పరామర్శించారు.. మృతుడి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్, సర్పంచ్‌లు సుశీల్ నాయక్,హనుమంతు, జిల్లా రైతుబంధు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపి డైరెక్టర్ దైద రవి, పార్టీ సీనియర్ నాయకులు రాయనబోయిన వెంకన్న యాదవ్, బిఆర్ఎస్ యువజన భాగం మండల అధ్యక్షుడు కాంతారావు, బైరం కృష్ణ, జంగిలి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సైదులు ,రేవూరి కోటయ్య తదితరులు ఉన్నారు. అదేవిదంగా మండల కేంద్రంలోని బైరం దేవి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుండగా ఆమెను పరామర్శించారు

## బిఆర్ఎస్ పార్టీలో నుంచి బిజెపిలో చేరికలు

<u>*తుర్కపల్లి ప్రభాతవార్త:*</u>



తుర్కపల్లి మండలం మాదాపూర్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు చిలుకూరి రమేష్, పాముల ఉపేందర్, ఎర్రవెల్లి గాలయ్య, ఎర్రవెల్లి బొంతయ్యలు శుక్రవారం ఆలేరు బిజిపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం

<u>*తుర్కపల్లి ప్రభాతవార్త:*</u>



తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి తిరిగి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహులు, ఆలేరు ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ గడ్డమీది నిఖిల్ గౌడ్, తుర్కపల్లి మండల్ వైస్ ప్రెసిడంట్ సుదర్శన గౌడ్, మండల్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పాముల బాలయ్య, ఎన్ఎస్‌యూఐ మండల్ ప్రెసిడెంట్ ఒగ్గు శివ, ఓబిసి జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఇంద్రపాలకృష్ణ, మాదాపూర్ యూత్ ప్రెసిడెంట్ గోసుల వెంకటేశం, ఒగ్గు కృష్ణ, ఒగ్గు బిక్షపతి, జూకంటి ఆంజనేయులు వెంకటేష్, ఒగ్గు సత్యనారాయణ, మేకల కుమార్, పంది మేల్లష్ పాముల బాలయ్య శ్రీకాంత్ వీరేశం, జాలిగం విజయ్, జాలిగం క్రాంతి, మేకల శ్రీకాంత్ పాల్గొన్నార

## వీరారెడ్డిపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమం

<u>*తుర్కపల్లి ప్రభాతవార్త:*</u>



తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఇంటింటికి తిరిగి గుర్తుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, ఎంపీపీ భూక్యాసుశీల రవీందర్ నాయక్, మండల పార్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్, పిఏసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపీటీసలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో రెండు కేజీల తరుగు సరికాదు

<u>*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త*</u>



హుజూర్‌నగర్‌లో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఒక బస్తాలో 2 కేజీల తరుగు పద్ధతి మానుకోవాలని అఖిలపక్ష రైతు సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం రైస్ మిల్లు యాజమాన్యాలకు ఈ విషయమై వినతిపత్రం అందించి మాట్లాడుతూ గతంలో ఎన్నోసార్లు 2 కేజీల తరుగు విషయమై ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసి తరుగు తొలగించమని ప్రకటించిన తరా వ్రత మళ్లీ తిరిగి సమస్యను మిల్లర్లు సృష్టించడం సరికాదని ఈ విషయంలో గతంలో చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేసి తరుగు విధానం ఎత్తివేయాలన్నారు. లేనిఎడల రైతులను సంఘటితం చేసి ఉద్యమాలకు సిద్ద మవుతామనా న్నరు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రైతు సంఘాల నాయకులు మేకల నాగేశ్వరరావు, కొప్పోజు సూర్యనారాయణ, దుగ్గి బ్రహ్మం, కంబాలశ్రీనివాస్, కాకి అజయ్, శ్రీనివాసరెడ్డి, భిక్షం, పూర్ణచంద్రరావు, రైస్ మిల్లర్స్ అధ్యక్షులు పొలిశెట్టి నర్సింహారావు, గెల్లి అపా ్రరావు, గజ్జి ప్రభాకర్, దొంగరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పైళ్ల వనిత శేఖర్ రెడ్డి



<u>*భూదాన్ పోచపంల్లి ప్రభాతవార్త:*</u>

శుక్రవారం వంక మామిడి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే సతీమణి వనిత శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేయాలని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో అభివృద్ధి జరుగుతుందని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మరోసారి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రతి ఒక్కరిని అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పీఏసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, రైతు సమయమైన సమితి కన్వీనర్ రావుల శేఖర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షురాలు బత్తుల మాధవి శ్రీశైలం గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బొడిగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో కాషాయ జెండా ఎగరడం ఖాయం



<u>*తుర్కపల్లి ప్రభాతవార్త:*</u>

ఆలేరులో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఆలేరు బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మినారాయణ గౌడ్ సమక్షంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు ప్రజలకు తెలియజేసి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరచాలని అన్నారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటెసి గెలిపించాలని కోరారు. ఇల్లు లెని ప్రతి పేదవాడికి ఆవాస్ యోజన పథకంలో భాగంగా ప్రతి పేదవాడికి ఇల్లు కట్టిస్తామని, ఉచిత వైద్యం, విద్య కల్పిస్తామని ప్రజలకు తెలియజేయాలనిఇ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో

# మంత్రి కెటిఆర్‌ను లక్ష మెజారిటీతో గెలిపించాలి

## బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జక్కుల నారాయణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు ఆవుదూత మహేందర్ ఆధ్వర్యంలో యువజన నాయకుల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జక్కుల నాగరాజు, మెంగని మనోహర్‌లు హాజరై యువ ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కెటిఆర్‌కు యువత అండగా ఉండి లక్ష మెజారిటీతో గెలిపించాలని అన్నారు. 6వ తేదీన ఎల్లారెడ్డిపేట లో జరిగే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండలం నుంచి యువకులు భారీగా తరలి రావాలని అన్నారు. మంత్రి కెటిఆర్ సభకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో కనివిని ఎరగని రీతిలో సభను విజయవంతం చేయాలని యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు శ్రీధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి నేరెళ్ల అనిల్, మండల సీనియర్ యూత్ నాయకులు కోడూరు



భాస్కర్, అబ్బిడి అనిల్ కుమార్, కొత్త సంతోష్, బోలవేణి ఎల్లం యాదవ్, బండి జగన్, వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు, యువకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి, రామచంద్రపూర్ గ్రామాల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు సారంపల్లి నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్, గ్రామ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు, ఇతర నేతలు ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం లేకపోవడం వల్లనే కాంగ్రెస్ గూటికి చేరినట్లు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేయాలని, పార్టీలో చేరిన వారికిసూచించారు. చేతి గుర్తుకు ఓటు వేసేలా పార్టీ ఆరో గ్యారెంటీలను ప్రజలకు వివరించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, యువజన



కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగల రాజు, భరత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## గ్రామాల్లో రోజు రోజుకు కెటిఆర్‌కు పెరుగుతున్న మద్దతు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామ గౌడ సంఘం, యాదవ సంఘం కులస్తులు మంత్రి కెటిఆర్‌కు సంపూర్ణ మద్ధతు తెలిపి, కారు గుర్తుకు ఓటు వేస్తామని మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంఒల బిఆర్ఎస్ నాయకుల సమక్షంలో శుక్రవారం ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత కెటిఆర్‌కు మద్ధతు తెలిపిన గౌడ, యాదవ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 900 పైచిలుకు ఓట్లు ఉన్నాయని, దాదాపు 90శాతం ఓట్లు కెటిఆర్‌కు పడేలా చొరవ తీసుకోవాలని గ్రామస్తులతో చిక్కాల పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యఓఉలు రాజన్న, ఎంపిపి పడగల మానస, మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య, ఉప సర్పంచ్ పెద్దూరు తిరుపతి, మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్, బండి జగన్, చీమల ప్రశాంత్ యాదవ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చందుర్తిలో చల్మెడ కూతురు ప్రచారం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మినర్సింహా రావు కూతురు నిహారిక ఇంటింటా తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ప్రతి ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కెసిఆర్ పేద ప్రజల అభ్యున్నతికి గడిచిన కాలంలో సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటిలో వెలుగులు నింపారని, రాబోయే కాలంలో కూడా మరిన్ని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ కొత్త మేనిఫెస్టో సరికొత్త పథకాలు మీ ముందు ఉన్నాయని, మూడవసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని, మన వేములవాడ నియోజక వర్గంలో చల్మెడ లక్ష్మి నర్సింహ రావును భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తిప్పని శ్రీనివాస్, పొన్నాల శ్రీనివాస రావు, గంగాధర్, బత్తుల కమలాకర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన జడ్పీటిసి

కట్టంగూర్, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలకేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసి బిఆర్ఎస్ పట్టణశాఖ కార్యాలయాన్ని శుక్రవారం జడ్పీటిసి తరాల బలరామ్ ప్రారంభించారు. ఈసందర్భంగా బలరామ్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్‌గౌడ్, పట్టణ ఇన్‌చార్జి పెద్ది బాలనర్సింహగౌడ్, మాజీ ఉపసర్పంచి అంతటి శ్రీను,పార్టీనాయకులు మేకల రమేష్,నోముల వెంకటేశ్వర్లు, శ్రీపాద రామకృష్ణ,రాచకొండ యాదయ్య, జిల్లా యాదయ్య,ఎరుకల సైదులు, పోగుల అంజయ్య,వార్డ్ మెంబర్ రెడ్డిపల్లి మనోహర్, అంతటి నాగమణి నాగేష్, పోగుల నరసింహ, మేకల శివ, అంతటి రామకృష్ణ, బొల్లెద్దు నరసింహ,అంతటి అంజయ్య, అబ్బగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌కు పరామర్శించిన గుత్తా

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని చిన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మా సతీమణికి శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , జిల్లా గ్రంధాలయాల సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డితో కలిసి వారి గృహంలో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నివాళులు అర్పించిన వారిలో ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, మాజి సర్పంచ్ బాణాల బాస్కర్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## కలిసి కట్టుగా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేద్దాం

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపుకు కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.శుక్రవారం ఇటీవలి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు రేగట్టె లింగస్వామిని నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో పార్టీ నేతలతో మర్యాద పూర్వకంగా కలిసి అభినందించి మాట్లాడారు.అందరం కలిసి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం



నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కేవలం కేసీఆర్‌తోనే సాధ్యమయ్యిందని, మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని ఇచ్చే ఎన్నికల్లో ఆయనకు పూర్తి మద్దతునిచ్చి మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు సహకరించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లింసోదరులతో సమావేశమై మాట్లాడారు.బిఆర్ఎస్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు.

# కాంగ్రెస్‌పార్టీతోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యం :వేముల వీరేశం

*చిట్యాల రూరల్,నవంబర్ 03, ప్రభాతవార్త:*

అధికార పార్టీ నేతల నియంతృత్వ పోకడలతో గ్రామ,మండల స్థాయినాయకులు విసిగిపోయారని ప్రజలకు సేవ చేసే అవకాశం లేకుండా పోయిందని భావించి కాంగ్రెస్ పార్టీలో చెరుతున్నారని నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడపాక లింగస్వామి,ఎలికట్టె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరిరెడ్డి, ఇప్పె గోపాల్, ఉయ్యాల సుమంత్, పుట్ట సంజీవ, ఉయ్యాల నవీన్, సోమనబోయిన విఘ్నేశ్, సుక్కశివాజీ శుక్రవారం వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కాంగ్రెస్ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రతి గడపకు కార్యకర్తలు తీసుకెళ్ళి పార్టీ గెలుపుకు కృసి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కందిమళ్ళ



శిశుపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ,నాయకులు నర్రామోహన్‌రెడ్డి,ఉయ్యాల శివగౌడ్, నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, నీలకంఠంలింగస్వామి, బండ అంజయ్య, దుబ్బ కుమారస్వామి, దోర్నాల రామచంద్రం, నమ్ముల కిరణ్, నక్కెరి శ్రీను, చెరుకు స్వామి, బుస్సు శ్రీనివాస్, జిల్లా వెంకటేష్, మహేష్, శివ తదితరులు ఉన్నారు.

# చిరుమర్తి గెలుపును కాంక్షిస్తూ ప్రచారం

## ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు

*చిట్యాల రూరల్,నవంబర్ 03, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆకాంక్షిస్తూ చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి పిట్టంపల్లి గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు,నాయకులు ముమ్మర ప్రచారం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ మెనిఫెస్టో,అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసికారు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈకార్యక్రమంలో నాయకులు రాచకొండ కిష్టయ్య, బీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, రత్నం నర్సింహ, కొయగూర నర్సింహ, బుస్సు



వరప్రసాద్, బుస్సు లింగస్వామి, చెరుకుపల్లి సాయిలు, మహ్మద్ వాజీద్, అన్నెబోయిన వెంకటేష్, కుంభం భూషయ్య, చెరుకుపల్లి మహేష్, బొడిగె సాయికుమార్ గౌడ్, బొడిగె రవీందర్, బొబ్బల చంద్రారెడ్డి, నమ్ముల అనిల్ గౌడ్, జవాజిశేఖర్, రాచకొండ అంజయ్య, పంతంగి ప్రణయ్, రత్నం సంజీవ, పవన్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం ప్రారంభం


*చిట్యాల,నవంబర్ 03, ప్రభాతవార్త:*



చిట్యాల మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. ముందుగా స్థానిక కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని రెండో వార్డు నుడి ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకే ఓటేయాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్‌కమిటి చైర్మన్ ఆదిమల్లయ్య యాదవ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కూరేల్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు, పొన్నం లక్ష్మయ్య, గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, కోనేటి కృష్ణ, దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, జగిని భిక్షంరెడ్డి, శీల సత్యనారాయణ, కొల్లోజు శ్రీనివాస్,జేయారపు శివప్రసాద్, రుద్రారపు యాదయ్య, కందాటి రమేష్‌రెడ్డి, జమాండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జిట్టా చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, ముబీన్, వల్లమల్ల గిరి తదితరులున్నారు.

# రాములమ్మ మృతికి వేముల ఘన నివాళి

*చిట్యాల రూరల్,నవంబర్ 03, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామ లింగేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోపగోని నర్సింహ మాతృమూర్తి గోపగోని రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ఆగ్రామంలో మృతురాలి కుటుంబసభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే ఉద్దీపన చైర్మన్ వేముల వీరేశం హాజరై రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహా, గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, సర్పంచులు జనగాం రవీందర్‌గౌడ్, దేశబోయిన మల్లమ్మపాపయ్య, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు అంబాల ప్రవీణ్, నాయకులు బండ అంజయ్య, దుబ్బ కుమారస్వామి,దోర్నాల రామచంద్రం, బట్టు అయిలేష్, చెరుకుస్వామిగౌడ్, మిద్దెల మధు, కాసర్ల రాజు, గోపగోని సైదులు తదితరులు ఉన్నారు.

# నాగార్జునసాగర్ జలాశయంలో ఉచిత చేప పిల్లల పంపిణీ

*నాగార్జునసాగర్, నవంబర్ 03, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ జలాశయంలో ఉచిత చేప పిల్లల పంపిణీ శుక్రవారం దయ్యాల గండి వద్ద నల్లగొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సుమారు 27 లక్షల చేప పిల్లలను రిజర్వాయర్‌లో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో బొచ్చే 10లక్షల 80వేలు, రోయ్యలు 13లక్షల 50వేలు, మోసు 2లక్షల 70వేలు ఈ కార్యక్రమాన్ని మత్సకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ సంఘ సభ్యులతో కలిసి చేప పిల్లలను జలాశయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మత్స్యకారుల జీవితాల్లో మరింత వెలుగులు నింపుతూ సకాలంలో చేప పిల్లల పంపిణీ చేస్తున్న ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. 27లక్షల చేపపిల్లలను మరింత పెంచే విదంగా కోటి చేప పిల్లల వరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల అధ్యక్షులు కారే రమణ, కార్యదర్శి కందాల తాతారావు, ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేశ్, సభ్యులు విజయ్, పుష్పాటి శివ, ఏసు, లక్ష్మి నాగరాజు, అప్పారావు, దేవుడు సత్యరావు, నూకరాజు, బంగారి, ముసలాయ, అప్పలరాజు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.






# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

*చిట్యాల,నవంబర్ 03, ప్రభాతవార్త:*



మున్సిపాలిటీలోని 4వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు ముప్ప మధుసూదన్‌రెడ్డి, కర్రె కుమార్, ఎస్‌కె మున్వీర్, కూరాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వీరికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జమాండ్ల జయమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# చంద్రయ్య మృతికి చిరుమర్తి ఘన నివాళి

*చిట్యాల రూరల్,నవంబర్ 03, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన కర్నాటి చంద్రయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం ఆ గ్రామానికి వెళ్ళి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎంపిడివో:ఆజ్మీరా దేవిక

*పెద్దఅడిశర్లపల్లి,నవంబర్03,ప్రభాతవార్త:*



త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మండలంలోని పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతుల సౌకర్యాలను ఎంపిడివో ఆజ్మీరా దేవిక సందర్శించి పరిశీలించారు.పిఏపల్లి,గుడిపల్లి ఉమ్మడి మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలో 52 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది, శుక్రవారం నాడు ఘట్‌నెమలిపురం, కోదండపురం, పోల్కంపల్లి, ఘనపురం, పిఏపల్లి గ్రామపంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించడం జరిగింది,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రజలకు,ఎన్నికల అధికారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసతుల సదుపాలయల ఏర్పాట్లును సరిచేసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచనలు,సలహాలు సూచించడం జరిగింది,పోలింగ్ కేంద్రాలలో ముఖ్యంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని,త్రాగునీటి వసతులు,నిరంతరం విద్యుత్ సరఫరా,మూత్రశాలలు పరిశుభ్రంగా ఉండే విధంగా, వృద్ధులు సులభంగా నడవడాన్నికి ర్యాంపులు ఏర్పాటు చేసుకోవాలని ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో ఎంపివో మోహన్‌రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు,

# అకాల వర్షానికి, ఈదురు గాలులకు 3250 ఎకరాల పంట నష్టం



**నేరేడుచర్లటౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వీచిన ఈదురు గాలులకు 3250 ఎకరాల వరిపంట నేలకొరిగి రైతులకు నష్టం వాటిల్లింది. మండలంలో ప్రస్తుతం సాగర్ కాలువ నీరు రాకపోవడంతో బావులు, బోర్లు కలిగిన రైతులు సుమారు 20,682 ఎకరాల వరిసాగు చేశారు. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్తితి నెలకొని వర్షాలు కురవకపోవడం కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురవక నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌లోకి నీరు రాకపోవడంతో అన్నదాతలు ఆరుగాలం శ్రమించి ఉన్న నీటి వనరులతో అతి కష్టం మీద పంటను కాపాడుకుంటూ సాగు చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షానికి వరిపంట నేలకొరిగి తీవ్రంగా నష్టపోయామని అన్నదాతలు లబోదిబోమంటున్నారు. మండలంలో 21.0 మీ.మీటర్ల వర్షపాతం నమోదైంది. సుమారు ఎకరానికి రూ.20 వేలు పెట్టుబడి పెట్టి పండించగా అకాల వర్షానికి వర్షార్పణం అయిందని జానల్‌దిన్నెకు చెందిన రైతు వెంకట రమణ బట్టార్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారుల సర్వే ప్రకారం 10,408 మంది రైతులకు గాను 3250 ఎకరాల పంట నష్టం వాటిల్లింది. తాము ఆరుగాలం శ్రమించి పెట్టుబడి పెట్టి పండించిన పంట చేతికి అందివచ్చే సమయంలో నేలకొరిగి నష్టపోయి నందున తగు నష్టపరిహారంఅందించాలని కోరుతున్నారు.

# సుపరిపాలన ఆదరించాలి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



**చిట్యాల,నవంబర్ 03, ప్రభాతవార్త:** సుపరిపాలన ఆదిరించాలని కెసిఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రి అయ్యేలా బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు తమ పార్టీల ఎజెండాలను ప్రచారం చేసుకోవాలి కానీ, ఎదుటి పార్టీలను కానీ, వ్యక్తులను కానీ వ్యక్తిగత దూషణ చేయరాదని సూచించారు. ఎన్నికల వేళ రాజకీయ పార్టీలలో వివిధ సమీకరణాలు,పార్టీలు మారడం ప్రజలు జీర్ణించుకోవడంలేదని అన్నారు. గతంలో సుమారు 50 సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వాలను, 14 సంవత్సరాల పైగా టిడిపి ప్రభుత్వాలను, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు చూశారని అన్నారు. 60 సంవత్సరాలుగా అభివృద్ధి చెందనిది గత 10 సంవత్సరాలలో అన్ని రంగాలలో దేశానికి తలమానికంగా తెలంగాణ రాష్ట్రాన్నిన తీర్చిదిద్దిన కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి రావాలంటే టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రూ. 30వేల కోట్లతో యాదాద్రిథర్మల్ పవర్ ప్లాంట్ రూ. 1500కోట్లతో అధ్యాత్మిక కేంద్రంగా యాదాద్రిని తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్ దక్కుతుందన్నారు. రైతులు రాజు చేస్తూ రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంటును ఇస్తూ వ్యవసాయం రంగంలోనే దేశాల్లో మొదటిస్థానంలో తెలంగాణ నిలుపారని అన్నారు. విద్య,వైద్య, సంక్షేమ రంగంలో మనరాష్ట్రం దేశానికి ఆదర్శమైందని అన్నారు. ఎన్నికల వేళ వివిధ పార్టీల నాయకుల కల్లబొల్లి మాటలకు నమ్మరాదని సూచించారు.

# హుజుర్‌నగర్ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం : ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి



**– అభ్యర్థిగా కాదు కార్యకర్తగా పనిచేస్తా**

**హుజుర్‌నగర్ నవంబర్ 3 ప్రభాతవార్త :** హుజుర్‌నగర్ గడ్డపై కాషాయ జెండాను ఎగురవేస్తామని భారతీయజనతాపార్టీ అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి అన్నారు.హుజుర్‌నగర్ నియోజ కవర్గంలో బిజెపి అభ్యర్థిగా అధికారికంగా ప్రకటించిన తరువాత మొదటిసారిగా నియోజకవర్గ కేంద్రమైన హుజుర్‌నగర్‌కు వచ్చిన సందర్భంగా శుక్రవారం ఆమె పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డితో కలిసి పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. పదేళ్ల బిఆర్ఎస్, అంతకుముందు పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీలతో ప్రజలు విసుగు చెందారని తెలిపారు. ఎన్నికల రేసులో బిజెపి పార్టీ నుంచి మహిళగా ప్రజల ముందుకొచ్చానని నియోజకవర్గ ప్రజలంతా ఆదరిస్తారని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండ నియోజకవర్గంలో బిజెపి జెండాను ఎగురవేస్తామన్నారు. మోడి పాలన పట్ల పలువురు ఆకర్షితులై బిజెపి లో చేరుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని ఈపథకాలను ప్రతి ఇంటికి చేరేవిధంగా కార్తకర్తలు ప్రచారం చేపట్టాలని కోరారు. సుదీర్ఘకాలంగా పార్టీలో పనిచేస్తు తనకు టికెట్ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి, రా ష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో హుజుర్‌నగర్ నియోజకవర్గంలో తాను విజయం సాధించటం ఖాయమన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం దళితులను దళితబంధు పేరుతో మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. మాయమాటలతో మోసపూరితమైన వాగ్ధానాలతో గిరిజనలను, రైతులను కెసిఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. సంక్షేమ పథకాల పేరుతో అన్ని వర్గాల ప్రజలను కెసిఆర్ ప్రభుత్వం వంచన చేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపి అభ్యర్థి శ్రీలతరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేపట్టాలని కోరారు. మొదట పట్టణంలోని మిర్యాలగూడ రోడ్‌లో పార్టీ కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. అంతకు ముందు గోపాలపురం శివారులో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమావే శంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధజ ప్రత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గుండెబోయిన వీరబాబు, బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, మే కల నాగేశ్వరరావు, అంజిరెడ్డి, కోటిరెడ్డి, విజయ్‌భాస్కర్, కీత శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి అనురాధ



**మోటకొండూర్ ప్రభాతవార్త :** నాణ్యత ప్రమాణాలను పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ అన్నారు. మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించి మాట్లాడారు. అందులో భాగంగా రైతులు మద్దతు ధర తీసుకోవాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రికార్డులను పరిశీలించి రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రికార్డులను పరిశీలించి రైతలకు ఎటువంటి



ఇబ్బంది లేకుండా సాఫీగా కొనుగోలు ప్రక్రియ జరిగే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మండల కేంద్రంలోని మన గ్రోమోర్ విత్తన దుకాణాంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించి స్టాక్, బిల్ బుక్‌లను అందులో భాగంగా ధాన్యాలక్ష్మి సీడ్ కంపెనీకి సంబంధించిన వివిధ వరి రకాల విత్తనాలు తూకం వేయగా 30 కిలోల బ్యాగుకు 29కిలోల 750 గ్రాములు, 10కిలోల బ్యాగుకు 9కిలోల 780 గ్రాములు బరువులో వ్యత్యాసం గమనించారు. ఇందుకు గాను గ్రోమోర్ సెంటర్లో 55.4 క్వింటాళ్లు రూ.22లక్షల 11వేల 920లు స్టాకుని 21రోజులకు ఎలాంటి విక్రయాలు చేయకూడదని ఆదేశించి విత్తన నమూనాలను సేకరించి హైదరాబాద్‌లోని విత్తన పరిశోధన, పరిశీలన కోసం పంపించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారిని సుబ్బారి, సుజాత, గ్రోమోర్ సెంటర్ ఇంచార్జి మధు, మంజూరి, ప్రశాంత్, ఏఈఓలు సంధ్య, శివాని, రైతులు పుష్ప, ప్రతాప్ రెడ్డి, అంజిరెడ్డి, పద్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారం షురూ

### కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు



**చింతలపాలెం నవంబర్ 3 ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. అంతకుముందు పలువురు నాయకులతో సమావేశమై బిఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకు వెళ్లి ప్రచారం చేయాలన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరుగుతుందని కారు గెలిస్తే సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కాంగ్రెస్ మాయ మాటలు నమ్మొద్దున్నారు. గతంలో అభివృద్ధి చేయని కాంగ్రెస్ కేవలం అధికారం కోసం ప్రజలను మోసం చేయడానికి అమలుకు నోచుకోని హామీలతో ప్రజల మద్యకు వస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రచారంలో రాంకోటిరెడ్డి, అమీర్‌సాబ్, మైబల్లి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటర్నింగ్ అధికారి కార్యాలయాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు

-జిల్లా ఎన్నికల అధికారి ఎం సతీష్ గురుమూర్తి

-కలెక్టర్ ఆర్ వి కర్ణన్

దేవరకొండ ప్రభాతవార్త:



నామినేషన్ల ప్రక్రియ కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంల్లో పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఎం సతీష్ గురుమూర్తి, జిల్లా కలెక్టర్ ఆర్వి కర్ణన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం దేవరకొండ అసెంబ్లీ రిజర్నింగ్ అధికారి కార్యాలయాన్ని వారు సందర్శించి మాట్లాడారు నామినేషన్ల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు పరిశీలించాలన్నారు. ఎన్నికల నిబంధనాల ప్రకారం రిటర్నింగ్ అధికారి పాటించాల్సి న నియమ నిబంధనలు, హెల్ప్ డెస్క్, ఆన్లైన్ నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలపై రిటర్నింగ్ అధికారి శ్రీరాములుతో మాట్లాడి, వివిధ జాగ్రత్తలు తెలియజేశారు. నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులుచ, ప్రతిపాదకులు ఇతరుల కోసం తాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లను స్వీకరించాలని సూచించారు. అభ్యర్థులకు వచ్చే సందేహాలకు ఎలాంటి పొరపాట్లు లేకుండా నామినేషన్లు సమర్పించేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం వివిధ దస్త్రాలను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రం తనిఖీ చేసిన డిఆర్డిఓ

కట్టంగూర్, నవంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని అయిటిపాములలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం డిఆర్డిఓ కాళిందిని సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రంలో రికార్డులను పరిశీలించి, ధాన్యం తరలింపు, మిల్లింగ్ విధానాన్ని పరిశీలించారు. అనంతరం కొనుగోలు కేంద్రంలోని సిబ్బందికి పలు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ కాళిందిని, డిఎస్ఓ వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. 17శాతం తేమ ఉండే విధంగా చూడాలని, ధాన ్యం కల్లాలయందు ఆరబెట్టి శుభ్రపర్చిన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా వర్షపు సూచనలు ఉన్న నేపథ్యంలో రైతులంతా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి ఆర్ఐ రాచకొండ జ్యోతి, ఎపిఓ చౌగోని వినోద, విఓఎలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన మాజీ జెడ్పీటిసి పెద్దిటి

చౌటుప్పల్, నవంబర్ 3 ప్రభాతవార్త




బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, ఐటి శాఖా మంత్రి కెటి.రామారావు సమక్షంలో, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం చౌటుప్పల్ మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా వేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటు అల్లాపురం సర్పంచు కొలను శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# పిహెచ్‌సిలో అన్నిరకాలు చికిత్సలు అందించాలి





ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోగులకు విధిగా అన్ని రకాల చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ కోరారు.శుక్రవారం నాడు కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్లు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిడిపిఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భిణీ స్త్రీలకు, అదేవిధంగా చిన్నారుల ఎదుగుదల కోసం పౌష్టికాహారము అంగన్వాడీల ద్వారా అందించాలని ఆయన తెలిపారు. చిన్నపిల్లల ఎదుగుదల లో సమస్యలు ఉంటే సిడిపిఓలు ఆ చిన్నారులను సంబంధిత పిహెచ్సి డాక్టర్ల వద్దకు తీసుకువెళ్లి వైద్య చికిత్స అందేలా చూడాలన్నారు. డాక్టర్లు కూడా పిహెచ్‌ఎసిల వారిగా చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చ వా పా ల న్నా ర ు. హెచ్ఐవి పేషెంట్లకు విధిగా ఎక్స రే, స్ప్యూటమ్ చేయా లన్నారు. టీబి టెస్టులు ఇంకా పెంచాలన్నారు. డెంగ్యూ కేసుల విషయంపై డాక్టర్లను ప్రశ్నించగా కొన్ని ప్రాంతాలలో జ్వరాలు తగ్గుముఖం పట్టాయి అన్నారు. అయినా కూడా డెంగ్యూ, ఫీవర్ టెస్టులను కొనసాగించాలని ఆయన ఆదేశించారు. ఏఎన్సి రిజిస్ట్రేషన్ రిపోర్టులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా చికిత్సలను మండలాల వారీగా సమీక్షిస్తూ శాలిగౌరారం పీహెచ్సీ కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఓ, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చేయాలన్నారు. డెలివరీలు కొన్ని ప్రాంతాలలో ప్రోగ్రెస్ ఉన్న, మిగతా ప్రాంతాలలో పురోగతి కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ హెచ్ ఓ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు గర్భిణీ స్త్రీలు చికిత్స కోసం వచ్చినట్లయితే వారికి విధిగా అంగన్వాడీల ద్వారా భోజన సదుపాయం కల్పించాలన్నారు. డెంగ్యూ కిట్లు, డయాగ్నస్టిక్స్ సెంటర్ కు అవసరమైన వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు. సాధా రణ ఎన్నికలలో భాగంగా కోవిడ్ పేషెంట్లకు పోస్టల్ బ్యాలెట్స్ సౌకర్యం ఉందన్నారు. కాబట్టి ఎవరైనా కోవిడ్ పేషెంట్లు ఉంటే వారి వివరాలను ఆయా నియోజక వర్గ ఆర్.ఒ.లకు తెలియ జేయాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ కొండలరావు, జిల్లా కేంద్ర ఆసు పత్రి సూపరింటెండెంట్ లచ్చు, డిసిహెచ్ఎస్ మాతృ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్వో కార్యాలయం ముందు 144సెక్షన్ అమలు

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:

ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభం అయ్యింది.ఈ నేపథ్యంలో స్థానిక గుండ్రపల్లి రోడ్‌లోఉన్న ఆర్వో కార్యాలయం ముందు 100మీటర్ల పరిధిలో పోలీసులు గట్టి బందోబస్తు , బరికేడ్‌లు ఏర్పాటు చేశారు.ఆర్వో పరిధిలోని దుకాణాలను మూసివేశారు. గతంలో మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా 2008 పోలింగ్ కేంద్రాలు ఉండగా, అదనంగా మరో 9 పోలింగ్ కేంద్రాలు నూతనంగా ఏర్పాటు చేశారు. నగదు, బంగారం ఇతరత్రా వస్తువుల సరఫరాపై నిఘా ఉంచేందుకు మండలంలోని ఉడుతపల్లి ,మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి, మునుగోడు మండలం గూడపూర్, చౌటుప్పల్ మండలం తూప్రాన్‌పేట గ్రామ శివారుల్లో ప్రధాన చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. ప్రతి చెక్ పోస్టువద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు. మునుగోడు నియోజకవర్గంలో 112 గ్రామాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. అక్కడ ప్రత్యేక పోలీసులతో నిఘా పెట్టారు. నాలుగు ఫ్లయింగ్ స్వాడ్‌లు, రెండు వీడియో బృందాలు, 9 బృందాలు పని చేస్తున్నాయి.ఆర్డీవో కార్యాలయం వద్ద ఇద్ద డిఎస్పీలు, ముగ్గురు సిఐలు, 8మంది ఎస్ఐలు, 40మంది పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ ఉంటుంది. కార్యాలయం 100మీటర్ల దూరంలో భారీ కేడ్‌లు ఏర్పాటు చేశారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా,2,48,377 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,24,434 మహిళలు, 1,23,938 ఉన్నారు.నామినేషన్ ఫారం పూర్తి చేయడానికి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.న ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా మునుగోడు ప్రజలు సహకరించాలని ఆర్వో దామోదర్‌రావు తెలిపారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతిపై అట్రాసిటి కేసు పెట్టాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నేతి విద్యాసాగర్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య.శుక్రవారం టీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కమిటి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనుచిత వ్యాఖ్యలను వెనక్కు తీసుకోకపోతే దళితులుగా ఈ నియోజకవర్గంలో నేతి విద్యాసాగర్‌ని ఎక్కడ కూడా తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ



కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ సిరిపంగి స్వామి, చింత సుధాకర్, ఎస్స సెల్ మండల అధ్యక్షుడు అల్లె పరమేశ్, ఎస్ఎస్ఎల్ ఉపాధ్యాక్షులు చింత సైదులు, మార్కెట్ మాజీ డైరెక్టర్ మేడి శంకర్, మేడి శంకర్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే పేదలకు మేలు

### ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, నవంబర్ 3, ప్రభాతవార్త

తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు అన్నిరకాలుగా మేలు చేకూరుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలో ఇస్మాయిల్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చిరుమర్తి బిఆర్ఎస్ మ్యానిఫేస్టోలో అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మరోమారు బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి తరాల బలరామ్, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అలుగుబెల్లి రాంరెడ్డి, పులిగిల్ల సైదులు, పులిగిల్ల వెంకన్న, అలుగుబెల్లి శేఖర్‌రెడ్డి, మేడబోయిన అంజనేయులు, రేకల బిక్షం, పెంజర్ల నాగరాజు, రేకల అండాలు, జాల రమేష్,గోదల శంకర్‌రెడ్డి, పులిగిల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# నియోజవర్గం అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్‌ను గెలిపించాలి

## నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్

పెద్దవూర, నవంబర్ 3 (ప్రభాతవార్త):
పెద్దవూర మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ముందుకు సాగాలంటే మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్‌కుమార్‌ను ఆశ్వీరదించాలని టిఆర్ఎస్వీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రమావత్ రవినాయక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు మన తలరాతను మార్చే బ్రహ్మాస్త్రం మండలంలో ఉన్న ప్రతి ఒక్క బిఆర్ఎస్వీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి తండాల్లో ప్రతి గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ గెలుపుకోసం ఒక సైనికులుగా పనిచేయాలని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను ఆనాడు ఏవిధంగా అయితే తెలంగాణ కోసం ఉద్యమం చేశాం. ఈ రోజు కూడా మన తెలంగాణ కోసం అదేవిధంగా కంకణబద్ధులై పనిచేయాలన్నారు.



నాగార్జునసాగర్ నియోజకవర్గంలో గత 70 సంవత్సరాలలో ఎప్పుడు జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి జరిగిందని తెలిపారు. నోముల భగత్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్వీ మండల తరి వెంకటయ్య, జిల్లా కొండల్, ఆంజనేయులు, తరుణ్, సైదులు, గణేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సమగ్రాభివృద్ధి కోసం మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి

## -బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 3 (ప్రభాతవార్త)
మిర్యాలగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో సమగ్రాభివృద్ధి కోసం మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే రావాలని మిర్యాలగూడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్‌రావు ప్రజలను కోరారు. శుక్రవారం మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండా, భగ్యాతండా, చిల్లాపురం, కుంటకిందితండా, ఐలాపురం, కుర్యాతండా, టిక్యాతండా, జంకుతండా, వెంకటాద్రిపాలెం, శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా తదితర గ్రామాల్లో ప్రగతియాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ తెల్లరేషన్‌కార్డులందరికి అన్నపూర్ణపథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని, ఆసరా పెన్షన్, రైతుబంధు లబ్ది దశలవారీగా పెంపుదల చేస్తామన్నారు. ప్రతి ఇంటికి కెసిఆర్ భీమా అందిస్తామని వివరించారు. గత పదేళ్లలో గ్రామాల సమగ్రాభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. శ్రీనివాస్‌నగర్ గ్రామపంచాయతీ రాష్ట్రస్థాయిలోనే గాక దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందని, దీనికి మనమందరం గర్వపడుతున్నామన్నారు. అధికారంలోకి మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే వస్తుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి తమను మూడోసారి గెలిపించాలని, సిఎం కెసిఆర్ మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, దీని కోసం ప్రజలందరూ మరోసారి అశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి



నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మండ రైతుబంధు సమితి అధ్యక్షులు ఏడుకొండల్, పిఎసిఎస్ చైర్మన్లు వెలిశెట్టి రామకృష్ణ, శాగం అదిరెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), సర్పంచులు ధరావత్ రామచంద్రునాయక్, ధనావత్ సూర్యనాయక్, బారెడ్డి అశోక్‌రెడ్డి, కాంతమ్మసైదానాయక్, మల్లికంటి అనూషరెయిన్‌బాబు ఎంపిటిసి వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు మౌలాలు, ధనావత్ రవి,మాజీ ఎంపిటిసి రాందాస్, ఉపసర్పంచ్ బుచ్చినాను, బిఆర్ఎస్ శ్రేణులు టి.కోటేశ్వర్‌రావు,చందుయాదవ్, రామకృష్ణ, సైదానాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు రెండు నామినేషన్లు దాఖలు

మిర్యాలగూడ,నవంబర్ 3 (ప్రభాతవార్త



ఈనెల 30న జరగనున్న శాసనసభ ఎన్నికలకు గాను ఎన్నికల నోటిఫికేషన్ మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి, ఆర్టీఓ బి.చెన్నయ్య జారీ చేశారు. శుక్రవారం నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. నామినేషన్ల స్వీకరణ ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సమయం ఉండడంతో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఇద్దరు అభ్యర్థులు తమ నామినేషన్ దాఖలు చేశారు. తొలి నామినేషన్ మల్లిడి వెంకటరామ్‌రెడ్డి,రెండో నామినేషన్ ధనావత్ ఉషానాయక్ ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి చెన్నయ్యకు అందజేశారు. నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కావడంతో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి ఇరువైపుల భారీ పోలీస్ బందోబస్తును మిర్యాలగూడ డిఎస్‌పి బి.వెంకటగిరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. 100 మీటర్ల దూరంలో భారీ కేడ్లను ఏర్పాటు చేసి ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు వాహనాలను దారి మళ్లించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి హరిబాబు, సిఐలు రాఘవేందర్, నర్సింహారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్ఐలు నర్సింహులు, శివతేజ, శ్రీనునాయక్, రాంబాబు, కృష్ణయ్య, ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబుయాదవ్, ఎఎస్ఐలు వెంకటేశ్వర్లు, తబిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల సమస్యలపై అవగాహన

మిర్యాలగూడ క్రైం,నవంబర్ 3 (ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 3వ వార్డు తాళ్లగడ్డ ఇందిరమ్మకాలనీలో నివాస గృహల మీదుగా ఏర్పాట్లు చేసిన విద్యుత్ తీగలు తొలగించాలని జనతా ఫౌండేషన్ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ కోరారు. ఈ మేరకు శుక్రవారం విద్యుత్ వినియోగదారుల సదస్సులో స్థానికులతో కలిసి డిఇ వెంకటేశ్వర్లుకు వినతిపత్రాన్ని అందజేశారు. పేద ప్రజల నివాస గృహల మీదుగా ప్రమాదకరంగా ఉన్న తీగలను తొలగించాలని కోరారు. ఈ సదస్సులో భాగంగా పలువురు వినియోగదారుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కోడిరెక్క ఎడిఈ రవికుమార్, ఎఇలు కిషన్‌లాల్,వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, శ్రీనునాయక్, నిఖిత,జెఎఓ కొత్తపల్లి బాబురావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు నల్లగొండ జిల్లా సీనియర్ బేస్‌బాల్ జట్ల ఎంపిక

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 3 (ప్రభాతవార్త
తెలంగాణ రాష్ట్రస్థాయి ఇంటర్ డిస్ట్రిక్ట్ సీనియర్ బాలబాలికల బేస్‌బాల్ చాంపియన్‌షిప్ 2023 జరిగే క్రీడా పోటీలకు నల్లగొండ జిల్లా జట్ల ఎంపికను నల్లగొండలోని టిఎస్‌డబ్ల్యుఆర్‌డిసి కళాశాలలో ఈనెల 5న నిర్వహిస్తున్నట్లు నల్లగొండ బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు అమరావతి సైదులు, జిల్లా బేస్‌బాల్ సెక్రటరీ చిర్ర మల్లేష్‌యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంపికకు క్రీడాకారులు ఆధార్‌కార్డు, 3 పాస్‌ఫోటోలతో హాజరుకావాలన్నారు. సమాచారం కొరకు సెల్: 9705352638ను సంప్రదించాలన్నారు. ఈనెల 10,11, 12 తేదీల్లో నిర్మల్ జిల్లాలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




# కాంగ్రెస్ నాయకులు బిఆరెస్‌లో చేరిక

రామన్నపేట, నవంబరు3 (ప్రభాతవార్త



పట్టణంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బిఆరెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మిర్యాల మల్లేశం, యూత్ కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ మూసీబ్‌లతో పాటు పలువురు నాయకులు బిఆరెస్‌లో చేరారు. వీరికి చిరుమర్తి పార్టీ కండువాలను కప్పి బిఆరెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మూడవసారి బిఆరెస్ అధికారంలోకి రావడం ఖాయమని, బిఆరెస్ అభ్యర్థి అయిన చిరుమర్తి లింగయ్య గెలుపుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయికుమార్, ఎం.పి.టీ.సిలు వేమవరం సుధీర్‌బాబు, గొరిగె నర్సింహ, నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, కొమ్ము శేఖర్, ఎం.డి ఆమేర్, అన్వర్, కల్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి ఫౌండేషన్ ఆద్వర్యంలో సరుకుల పంపిణి

రామన్నపేట, నవంబరు3 (ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన ఓ పేద కుటుంబానికి శుక్రవారం మన సమిష్టి ఫౌండేషన్ ఆద్వర్యంలో అవసరమైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. జీవనోపాధి నిమిత్తం ఇంటింటికీ పాలప్యాకెట్లు సరఫరా చేస్తూ సంసారాన్ని నెట్టుకుంటూ బతుకుతున్న పోగాకు శ్రీను గత కొంతకాలం క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. ప్రస్తుతం అతని భార్య బ్రెయిన్‌ట్యూమర్‌తో బాదపడుతూ చికిత్స పొందుతుండగా వారి ఇరువురు పిల్లలు కుటుంబ పోషణకు పెట్రోల్‌బంకుల్లో పనిచేస్తూ తమ చదువులను కొనసాగిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు జెట్టి శివప్రసాద్ 25కిలోల బియ్యం, 14రకాల నిత్యావసర వస్తువులను కురగాయలను అందించారు. ఈ కార్యక్రమంలో పోతరాజు సాయి, మిర్యాల మల్లేశం, ఆమేర్, అమరేందర్‌రెడ్డి, ముత్యాల కిషన్, రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

మాడ్గులపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త):



టిపిసిసి ఇచ్చిన ఘర్ వాపసి కార్యక్రమంలో భాగంగా మాడ్గులపల్లి మండలం చిరుమర్తి గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు దామిడి గోపాలకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిక దామిడి గోపాలకృష్ణారెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లెంల నర్సింహ, మండల ఇన్‌చార్జి సైదిరెడ్డిలతో పాటు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు మాట ఇచ్చి తప్పిన కేసీఆర్: సంకినేని

<u>పెన్‌పహాడ్, నవంబర్ 3, ప్రభాతవార్త:</u>

తొమ్మిది సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా నిరుద్యోగ బృతి ఇస్తానని హామీ ఇచ్చి కేసీఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని బిజెపి పార్టీ ఎంఎల్ఏ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం, నారాయణగూడెం, నాగులపాడు, దోసపహాడ్, అనాజిపురం, అనంతారం గ్రామాల్లో ప్రజా సంగ్రామ ప్రచార యాత్రలో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబానికి నీల్లు నిధులు నియామకాలు అందాయని ఆరోపించారు. ఇటీవల ప్రకటించిన నోటిఫికేషన్ లు సరిగా నిర్వహించకుండా పేపర్ లీకేజితో నిరుద్యోగుల జీవితాలను బలి చేశారని అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్‌బెడ్ రూమ్ ఇల్లు, మిషన్ భగీరథ నీల్లు ఎవరికి అందాయో ప్రజలు ఆలోచించాలని తెలిపారు. సూర్యాపేట ఎమ్మెల్యే గా తనని గెలిపిస్తే సూర్యాపేట రైల్వే లైన్ తీసుకొస్తానని అన్నారు. బీఆర్ఎస్ అవినీతి పాలనకు చరమ గీతం పాడి పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పోకల రాములు, ఉపాధ్యక్షులు కన్నెకంటి ఈశ్వరయ్య, ఇంచార్జి పోకల వెంకటేశ్వర్లు, నారాయణ వెంకట్‌రెడ్డి, చింతారెడ్డి భద్రారెడ్డి, పుల్లారెడ్డి, ట్రైరి కపిల్‌రెడ్డి, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బోర రమేస్‌యాదవ్, గజ్జల వెంకటరెడ్డి, తూముల సాయి, చెన్ను రమణరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాల్లపల్లి మదు, మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య, హరికృష్ణ, నన్నెపంగ మట్టయ్య, మీసాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్వో కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అర్‌వి.కర్ణన్

<u>మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త</u>



అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్‌వి కర్ణన్ జిల్లాకు చేరుకున్న వ్యయ పరిశీలకులు డిఎం నిమ్జేలతో కలిసి మిర్యాలగూడ అర్వో కార్యాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అర్.వి.కర్ణన్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నామినేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను అదేశించారు. అర్వో కార్యాలయంలోని ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సహాయ అధికారి, అకౌంటింగ్ టీమ్ రిజిష్టర్లను ఏకవాక్ష పద్దతి ద్వారా పొందిన అనుమతుల వివరాలను పరిశీలించారు. అకౌంటింగ్ టీమ్, వివిటి టీమ్‌లతో ఎన్నికల వ్యయ నమోదుపై చర్చించారు. సి విజిల్ ద్వారా మోడల్‌కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదులు పరిశీలించి పరిష్కారం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల డబ్బు, మద్యం సరఫరా నిరోధించేందుకు తనిఖీలు విస్తృతంగా చేపట్టాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ హరిసింగ్, మిర్యాలగూడ అర్వో బి.చెన్నయ్య, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, తహశీల్దార్ హరిబాబు తదితరులున్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సంక్షేమం దయ్యాల సంపత్



<u>ఆలేరు, నవంబర్ 3, ప్రభాతవార్త:</u>

బీఆర్ఎస్ పార్టీతో మాత్రమే అభివృద్ధి సాధ్యమని ఆలేరు మున్సిపల్ 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్‌లు అన్నారు. శుక్రవారం రోజున యాదగిరిగుట్ట గొంగిడి నివాసంలో డీసీసీబీ చైర్మన్ టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి సమక్షంలో సంపత్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో 50 మంది యువకులు కాంగ్రెస్ బీజేపీ పార్టీ నుండి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని దీమా వ్యక్తం చేశారు.

## నాన్చుడి దోరణి నచ్చకనే ఒంటరి పోరు

### సిపిఎం, సిపిఐ కలిసి 40 స్థానాల్లో పోటీ..బిఅర్ఎస్, బిజెపి పార్టీలనే ఓడించాలి

<u>మిర్యాలగూడ, నవంబర్ 3 ప్రభాతవార్త</u>




అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇష్టం లేదని, అందుకే పొత్తుల విషయంలో నాన్చుడి దోరణి అవలంభిస్తుందని, అందుకే ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామని సిపిఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని టిఎన్‌అర్ గార్డెన్స్‌లో సిపిఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాష్ట్ర రాజకీయాల్లో కమ్యూనిస్టు పార్టీలు కీలకంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఎన్నికల్లో బిజెపి, టిఅర్ఎస్ పార్టీలను ఓడించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. ఇండియా కూటమిలో ఉండి మతోన్మాద అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించాలని ప్రజా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కలిసి రావాలని కాంగ్రెస్ పార్టీ తమతో సంప్రదింపులు జరిపిందని, సీట్ల సర్థుబాటు విషయంలో కాలయాపన చేస్తూ ఇబ్బందులు పెట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఒప్పుకున్న రెండు సీట్లు కూడా ఇవ్వకుండా జాప్యం చేయడంతో ఒంటరిగా పోటీ చేసేందుకు రాష్ట్ర కమిటి నిర్ణయించిందన్నారు.దేశంలో బిజెపి రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రభుత్వాలను గద్దెదించాలంటే కాంగ్రెస్ ప్రధాన పాత్ర పోషించాలని చెప్పారు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అధికారంలోకి రావాలని చిత్తశుద్ధి ఉంటే అందరిని కలుపుకపోయే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కొందరు కమ్యూనిస్టు పార్టీలపై అవమానకరంగా మాట్లాడుతున్నారని, అలా మాట్లాడితే భవిష్యత్తులో ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ నాన్చుడి దోరణి వలన ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామన్నారు. ఇప్పటికే 17 స్థానాలను గుర్తించామని ఇంకా మూడు స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్దంగా ఉన్నామని చెప్పారు. సిపిఐ పార్టీ కూడా కలిసి వస్తుందని అశిస్తున్నామని, ఇరు పార్టీలు కలిసి రాష్ట్రంలో సుమారు 40 స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. దేశంలో బిజెపి ప్రమాదకరంగా మారిందని, రాష్ట్రంలో బిఅర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు అవలభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మల్లు నాగార్జునరెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, లక్ష్మినారారయణ, నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, మహమ్మద్ హషం, డబ్బీకార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీస్, రవినాయక్, పాండు, మంగారెడ్డి, పరుశురాములు, వరలక్ష్మి, వినోద్‌నాయక్, ఎండి అంజాద్, ఖమ్మంపాటి శంకర్, కుర్రా సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సంక్షేమం: పద్మావతి

<u>మోతె, నవంబర్ 3, ప్రభాతవార్త:</u>



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని మామిళ్లగూడెంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు మెచ్చి మోతె, మామిల్లగూడెం, రాంపురం తండా గ్రామాల నుంచి 100 కుటుంబాల వారు వివిధ పార్టీల నుంచి మాజీ ఎమ్మెల్యే పద్మావతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేస్తుందని, బారాస నాయకులు చెప్పే మాటలు ఎవరు నమ్మొద్దని ఆమె తెలిపారు. బారాస నాయకులు పథకాల పేరు చెప్పి అవినీతికి పాల్పడ్డారని, వారిని ఇంటికి పారద్రోలే సమయం వచ్చిందని ఆమె అన్నారు. వివిధ పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్‌పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, మండల పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, గ్రామసర్పంచ్ చెరుకుపల్లి యల్లయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మైనంపాటి గురువారెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు నామినేషన్ల స్వీకరణ

<u>ఆలేరు, నవంబర్ 3, ప్రభాతవార్త:</u>




ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అసెంబ్లీ సాధారణ 2023 ఎన్నికల్లో బాగంగా శుక్రవారం రోజున పట్టణ కేంద్రంలో స్తానిక తాసిల్దార్ కార్యాలయంలో ఆలేరు 97 కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఎమ్మెల్యే అబ్యర్థి బీర్ల అయిలయ్య, యుగ తులసి పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థిగా కందాడి మణిపాల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేసి అదనపు కలెక్టర్ వీరారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అద్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, బ్లాక్ కాంగ్రెస్ తదితరులు పాల్గొన్నారు.

## పడాల శ్రీను గెలుపు కోసం ప్రత్యేక పూజలు

<u>ఆలేరు, నవంబర్ 3, ప్రభాతవార్త:</u>



ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో బిజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ గెలుపు కోసం, ఆలేరు మండల అద్యక్షులు దూసరి రాఘవేంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్థానిక సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి బాస్కర్‌గౌడ్, ఉపాద్యక్షులు అంకం రాజు, అంకిరెడ్డి శ్రీనివాస్, శక్తి కేంద్ర ఇంచార్జి తేరాల శంకర్, సీనియర్ నాయకులు ములుగు రాజు, మాసాపేట రాజు, యువ మోర్చా మండల అద్యఓఉలు మిట్టపల్లి సతీష్, యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ వాసం కిషోర్ భూత్ అద్యక్షులు గడ్డం సందీప్, అంకం శ్రీనివాస్, చొప్పరి శేఖర్, చిరంజి నరేస్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించండి, అభివృద్ధిని స్వాగతించండి

భువనగిరి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధిని స్వాగతించాలని కుంభం కీర్తి రెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా భువనగిరి పట్టణంలో పలు వార్డులలో గడపగడపకకు తిరిగి చేతి గుర్తుపై ఓటు వేసి అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. తన తండ్రి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలిచినట్లయితే భువనగిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు మూతపడ్డ పరిశ్రమలు పునరుద్ధరించి నూతన పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రెండుసార్లు స్థానికేతరులకు అవకాశం ఇచ్చారు. ఈసారి స్థానికుడైన కాంగ్రెస్ అభ్యర్థికి అవకాశం ఇవ్వాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, పార్టీ నాయకులు కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుర్రారంలో ప్రచారం చేస్తున్న కాలే సుమలత ఇంటింటి ప్రచారం

రాజాపేట ప్రభాతవార్త:



రాజీపేట మండలం కుర్రారం గ్రామంలో శుక్రవారం ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా చేయు గుర్తుకు ఓటు వేసి బీర్ల ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాకోవాలని కోరుతూ ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాలే సుమలత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు నుదుట బొట్టుపెట్టి ఓటును అభ్యర్థించారు. ఆరు గ్యారెంటీ పథకాల కరపత్రాలను అంజేశారు. మూడోసారి కూడా బిఆర్ఎస్‌కు ఓటు వేసి మోసపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పాండవుల బాలలక్ష్మి బసవరాజ్ గౌడ్ కోఆపరేటివ్ డైరెక్టర్ కత్తుల ఇంజిరెడ్డి, ఎర్రగుంట అనిల్, కొంపల్లి ఆంజనేయులు, వల్లూరి వీరస్వామి, వల్లూరి సంజీవ, మేడి యాదయ్య మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట నుండి అరుణాచలానికి ప్రత్యేక బస్సు

రాజాపేట ప్రభాతవార్త:

తమిళనాడులోని అరుణాచలేశ్వరుని గిరిప్రదర్శిన చేయాలనుకునే భక్తుల సౌకర్యార్థం ప్రతి పౌర్ణమికి ప్రత్యేక బస్సులకు నడుపనున్నట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు తెలిపారు. నంబర్-2023 నెలలో 27న, కార్తీక పౌర్ణమి సందర్భముగా కనీసం 30మంది భక్తుల ఉంటే యాదగిరిగుట్ట నుండి అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేస్తామని డిపో మేనేజర్ బి శ్రీనివాస్ తెలిపారు. పెద్దలకు రూ.40వేలు మరియు 12 సంవత్సరాలలోపు పిల్లలకు రూ.28వేలు టికెట్ ధర నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుని దర్శనానంతరం అరుణాచలానికి చేరుకుంటాయన్నారు. గిరి ప్రదర్శన పూర్తయిన తర్వాత అదే రోజు సాయంత్రం వెల్లూరులోని గోల్డెన్ టెంపుల్‌కు వెళ్తాయని, అక్కడ దర్శనానంతరం తిగరుపయానమవుతాయన్నారు. పూర్తి వివరాలకు 9959226310, 8639565696, 7382836203 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

త్రిపురారం,3నవంబర్,ప్రభాతవార్త:



నవంబర్ 30న జరిగే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి గెలవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, ఎంపిపి అనుముల శ్రీనివాస్‌రెడ్డి పాండమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి జానయన, నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి నరేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిబి రవి, ఉప సర్పంచ్ పిబి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు అనుముల వెంకట్‌రెడ్డి, అనుముల నాగయ్య, నారాయణ, పండు, రామలింగం, సైదులు, శ్రీనివాస్, మైసూరారెడ్డి,బోయ రవి, వలసాని శంకర్, యాట జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరిలో మొదటి రోజు నామినేషన్ నిల్

భువనగిరి ప్రభాతవార్త:



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మొదటి రోజు భువనగిరి నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థుల నుండి ఎటువంటి నామినేషన్లు దాఖలు కాలేదు. నామినేషన్లు వేయాలని యోచనలో ఉన్నవారు ముందస్తుగా 13 నామినేషన్ పత్రాలను తీసుకువెళ్లినట్లు అధికారులు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ల వేయవచ్చని అధికారులు వివరించారు.

## భువనగిరిలో ఎస్సీ, ఎస్టీ ఫ్యామిలీ కోర్టును ఏర్పాటు చేయాలి

భువనగిరి ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సి, ఎస్టీ జిల్లా కోర్టుతోపాటు ఫ్యామిలీ కోర్టును, మెడిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య ఆధ్వర్యంలో పలువురు న్యాయవాదులతో కలిసి శుక్రవారం జిల్లా ఫోర్ట్ పోలియో జడ్జి, హైకోర్టు జస్టిస్ ఈ.వి వేణుగోపాల్, హైకోర్టు జడ్జీ భీమపాక నగేష్, హైకోర్టు జిపి కొమ్ము, ప్రవీణ్, ఏజీపీలు సైదులు విష్ణు దేవేందర్‌లను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో గుడ్ల స్వామి, రాజిరెడ్డి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ముస్లిం, మైనార్టీ జిల్లా అధ్యక్షులు

భువనగిరి ప్రభాతవార్త:



భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వారితో పాటు 700 మందికి పైగా ముస్లిం మైనారిటీలు భువనగిరి పట్టణంలో స్థానిక ఏకే గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమానికి చేసే పథకాలకు ఆకర్షితులై, నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మైనార్టీల కోసం ఈద్గా స్థల కేటాయించి మైనార్టీల అభివృద్ధికి పాటుపడుతున్నందుకు వారి గెలుపుకు మద్దతుగా పార్టీట చేరారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## రేపాల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి 45వేల షెడ్డు నిర్మాణం

మునగాల ప్రభాతవార్త:



సూర్యాపేట జిల్లా మునగాల మండలం రేపాల గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయం ముందు ఉన్న రేకులు, కడ్డీలు పూర్తిగా శిధిలమైపోయాయి. దాత సహాయంతో నూతన రేకులు, కడ్డీలు ఏర్పాటు చేయడం జరిగింది. దాత రేపాల గ్రామ నివాసి సూర్యాపేట జమ్మిగడ్డలో నివాసం వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగం చేసి రిటైర్డ్ అయ్యారు. గండు రామయ్య భార్య వెంకటలక్ష్మి దంపతులు వీరు మాట్లాడుతూ.. స్వామివారికి సేవ చేయటం, సొంత గ్రామంలో అభివృద్ధి చేయడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. నిర్మాణానికి రూ.45వేల ఖర్చుతో షెడ్డు నిర్మించారు. వీరిని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ శొంఠి పరశురామయ్య శాలువతో సన్మానించారు. వారు మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి ఎటువంటి ఆదాయ వనరులు లేవు కావున ప్రపతి ఒక్కరు కూడా ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మాధవరం గ్రామంలో మల్లయ్య ప్రచారం

మునగాల ప్రభాతవార్త:



మాధవరం గ్రామంలో బీఆర్ ఎస్ నియోజకవర్గ అభ్యర్థి అయి నటువంటి మల్లయ్య యాదవ్ కారు గుర్తుకు ఓటు వేయాలని మండల సమన్వయ కమిటీ సభ్యులతో పాటు శుక్రవారం గంగమ్మ తల్లి గుడి దగ్గర పూజ కార్యక్రమం నిర్వహించి, ప్రచారం ప్రారంభించారు.

## కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకం అందని ఇల్లు లేదు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు(ఎం) మండలల కేంద్రంఓలని 1 వార్డులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలువలని ఆత్మకూర్, ఆత్మకూర్ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరు కారు గుర్తుకి ఓటు వేసి మరోసారి కేసీఆర్‌ని ముఖ్యమంత్రిని చేయాలని పట్టణ బీఆర్ఎస్ నాయకులు వార్డులోని ప్రతి గడప గడపకి తిరిగి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు కేసీఆర్ మా ఇంటి పెద్దకొడుకు, మేం బ్రతికి ఉన్నంత వరకు కేసీఆర్ కారు గుర్తుకే ఓటు వేస్తామని, మాతో పాటు మరో పది మందికి కూడా చెప్పి ఓటు ఎపిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మండల రైతు కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్ గౌడ్, మండల మహిళా, మైనార్టీ, బీసీ సెల్ అధ్యక్షులు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షంతో వరి పంట నేలపాలై నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయం అరిబండభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షంతో వేలాది ఎకరాలు వరిపంట నేలపాలయిందని రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట తీరా చే తికి వచ్చే సమయంలో నేలపాలు కావడంతో రైతు దిక్కుతోచని స్థితిలో ఉన్నందున రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.నష్టపోయిన పంటలకు ఎకరానికి రూ.10వేలు నష్టపరిహారం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సాగర్ ఆయకట్టుకు నీళ్ళురాక రైతులు వేల రూపాయలు ఖర్చు పెట్టి బోర్లు, బావుల ద్వారా కొద్దో గొప్పో వరిపంట వేస్తే తీరా చేతికి వచ్చే సమయంలో వర్షంతో



నేలపాలు కావడంతో రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిపిఎం పట్టణ నాయకులు నీలా రామ్మూర్తి, కుంకు తిరపతయ్య, అల్వాల శ్రీధర్, కోదాటి సైదులు, ఎస్‌కె.జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

ఈనెల 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహకరించాలని కోదాడ డీఎస్పీ ప్రకాశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగగిరి గ్రామంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు చేయకుండా ప్రశాంతంగా ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ



రామలింగారెడ్డి, ఎస్ఐ హరికృష్ణతోపాటు 6 మండలాల ఎస్ఐలు, 20 మంది ఐటిబిపి, 50 మంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకార్ పిహెచ్‌డి పరీక్షలో ప్రతిభ కనబరిచిన నేరేడుచర్ల విద్యార్థి

## జాతీయ స్థాయిలో 6వ ర్యాంక్ సాధించిన అరుణ్ తేజ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐకార్) 2023 సంవత్సరానికి పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో నేరేడుచర్ల విద్యార్థి అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 6వ ర్యాంక్ సాధించాడు. నేరేడుచర్ల పట్టణానికి చెందిన చిత్రం అరుణ్‌తేజ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ కేటగిరిలో మొదటి స్థానం సాధించి, జాతీయస్థాయిలో 6వ ర్యాంక్ సాధించాడు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన విశ్వనాథ్ ఉదయశ్రీ దంపతులు పెద్ద కుమారుడైన అరుణ్‌తేజ చిన్న వయసులోనే విద్యలో ఆసక్తి కనబరుస్తుండటంతో గమనించిన తల్లిదండ్రులు కుమారుడిని కష్టపడి చదివించారు. తేజ 10వ తరగతి నేరేడుచర్ల కృష్ణవేణి స్కూల్‌లో, ఇంటర్మీడియట్ హైద్రాబాద్ శ్రీచైతన్య కళాశాలలో పూర్తి చేశాడు. అనంతరం అగ్రికల్చర్ మీద ఆసక్తితో డిగ్రీకిబదులుగా అగ్రికల్చర్ కళాశాలలో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించాడు. దీంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో బిఎస్సీ పూర్తి చేశాడు. అనంతరం ఎమ్మెస్సీ ఐకార్ పరీక్షలోజాతీయస్థాయిలో 17వ ర్యాంక్ సాధించి ఇందిరాగాంధీ విశ్వ విద్యాలయంలో రాంపూర్‌లో పిజి విద్యనభ్యసించాడు. ప్రస్తుతం ఐకార్ పిహెచ్‌డి 2023 ప్రవేశ పరీక్షలో అగ్రికల్చర్ ఎక్స్‌ట్రాక్షన్ విభాగంలో జాతీయస్థాయిలో 6వ ర్యాంక్ సాధించి ప్రతిభ చాటుకున్నారు. భారతదేశంలో అత్యున్నత విశ్వ విద్యాలయం భారతీయవ్యవసాయ పరిశోధన సంస్థ న్యూఢిల్లీలో పిహెచ్‌డి సీటు సాధించారు. అరుణ్‌తేజ జాతీయస్థాయిలో ర్యాంక్ సాధించడంపట్ల తల్లి దండ్రులు, బంధువులు, స్నేహితులు అభినందించారు.



# మఠంపల్లి ఎస్ఐపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

*మఠంపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త*

మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ అధికార పార్టీకి సపోర్ట్ చేస్తున్నాడని శుక్రవారం మఠంపల్లి, చౌటపల్లి గ్రామాలకు చెందిన పలువురు మహిళలు, గ్రామస్థులు మఠంపల్లి ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిరా్యదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఐ అధికార పార్టీకి ఓటు వేయాలని లేకుంటే తమపై కేసులు వేస్తామని బెదిరిస్తున్నాడని ఆయనపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని హుజూర్‌నగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్క నరేష్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ (143 యూనియన్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్క నరేష్‌గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు కామళ్ల క్రాంతికుమార్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ యూనియన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటిసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వట్టికూటి మహేష్‌గౌడ్, గౌరవ అధ్యక్షులు పండ్ల నాగరాజుగౌడ్, జట్టి తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

*మఠంపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వైభవంగా దుర్గా సహస్రనామ పారాయణములు

*మేళ్ళచెరువు నవంబర్ 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా దుర్గా సహస్రనామ పారాయణములు, లలిత సహస్రనామపారాయణములు, సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అదిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు సెలక్షన్లు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌కు పట్టణంలోని వివిఎం పాఠశాలలో ఈనెల 5వ తేదీన నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌జిఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎండి.అజీం బాబా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాస్కెట్‌బాల్ పోటీలకు సంబంధించి అండర్ -14, అండర్ -17 బాల బాలికల ఎంపికకు సెలక్షన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ధృవీకరించిన సర్టిఫికెట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్, ఇంటర్ చదివే విద్యార్థులు 10వ తరగతి మెమోలతో హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9912296412 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

# ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 3 ప్రభాతవార్త*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశానుసారం బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుజ్జుల శ్రీనివాసరెడ్డి, కార్యదర్శిగా బెల్లంకొండ వెంకటనారాయణలను నియమిస్తూ నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు హామీలను అన్ని వర్గాల ప్రజలు మద్దతిస్తున్నారని, ఈ పథకాలను నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగెల రామకృష్ణారెడ్డి, పోతుల జ్ఞానయ్య, చింతకాయల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపాలెంలో పోలీస్‌ల ఫ్లాగ్ మార్చ్

*మఠంపల్లి నవంబర్ 3 ప్రభాతవార్త*

మండలంలోని సమస్యాత్మక గ్రామమైన రఘునాధపాలెం గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని పోలీసుల ఆధ్వర్యంలో గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికలపై ప్రజలకు అవకాహన కోసం గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రకాశ్, సిఐ రామలింగారెడ్డి, మఠంపల్లి ఎస్ఐ బాలకృష్ణ, పలువురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

*కొండమల్లేపల్లి 03 ప్రభాతవార్త*

మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి ఉప సర్పంచ్ మూడావత్ మంగ్యానాయక్ చొరవతో ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో 40 కుటుంబాలు శుక్రవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పందుల వెంకటయ్య, ఏద్పుల మల్లయ్య, ఎడ్ల వెంకటయ్య, ఇమ్మడి యాదగిరి, ఎడ్ల శంకర్, గుండాల రామకృష్ణ, ఏద్పుల శ్రీను, భూతరాజు భాను, యేకుల వెంకటయ్య తదితరులు ఉన్నారు. దోనియాలలో : కొండమల్లేపల్లి మండలం దోనియాల గ్రామం నుండి బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నుండి ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు మద్దిమడుగు అంజయ్య, నీలం మల్లేష్, గుండాల కొండలు, ఎలిమినేటి కాశయ్య, వెంకటేశ్వర్లు, శ్రీను యాదవ్, మేకల మహేష్, బొంత వెంకటేష్, గుండాల రాజు, రామకృష్ణ తదితరులు ఉన్నారు. అంబేద్కర్‌నగర్ కాలనీలో : మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో మూకుమ్మడిగా 100 కుటుంబాలు మోత్యనాయక్ చొరవతో



ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తామంతా బాలునాయక్ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు. పార్టీలో చేరిన వారిలో కప్పెర శ్రీరాములు, పర్వతం సుధాకర్, పర్వతం కొండల్, ఎల్లస్వామి, పర్వతం రామస్వామి, శ్రీను, నరహరి తదితరులు ఉన్నారు.

దుర్గానగర్ కాలనీలో : కొండమల్లేపల్లి పట్టణంలోని దుర్గానగర్ కాలనీ (బిసి కాలనీ) నుండి మహిళలు పట్టణ అధ్యక్షులు ఖైసర్‌ఖాన్ ఆధ్వర్యంలో సుమారు 20 కుటుంబాలు ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు వేమన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో శారద, లలిత, రాములమ్మ, ముత్తమ్మ, కనకమ్మ, వెంకటమ్మ, సరిత తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాలతో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

*ఌనాగారం 03 ప్రభాతవార్త*



బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కూరం వెంకన్న అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గంలో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌లు అత్యధిక మెజార్టీతో గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పేదల సంక్షేమం కోసం దళిత బంధు, బిసి బంధు రైతుల కోసం రైతు భీమా, రైతు బంధు, వృద్ధులు, వితంతవులు, ఒంటరి మహిళల కోసం పెన్షన్లు ఇస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే అబద్దాలు నమ్మి మోసపోవద్దని మరోసారి అవకాశం ఇచ్చి బిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి తెలియజేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంగా పని చేయాలి

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జయవీర్‌రెడ్డి

*తిరుమలగిరి సాగర్, 04, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పని చేయాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి డోర్ పోస్టర్ కరపత్రాలను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన అరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు చేరే విధంగా కరపత్రాలు పంపిణీ చేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అధికారంలో లేకపోయినప్పటికీ గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తున్న ప్రతి కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అయన పేర్కొన్నారు. ఎన్నికల్లో భారీ మెజారిటీ ఈ మండలం నుంచి వచ్చే సంకేతాలు వస్తున్నాయని తెలిపారు. మరికొంత మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారన్నారు. అనంతరం చిల్కాపురం 35 కుటుంబాలు, శీతలతండా, ధన్సింగ్‌తండా గ్రామాల నుంచి 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పీసీసీ డెలికేట్ కర్నాటి లింగారెడ్డి,



శంకర్‌నాయక్, జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు శాగం రాఘవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణానాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ శాగం శ్రవణ్‌కుమార్‌రెడ్డి, లాలునాయక్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మునినాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుముల అంజి, లాలునాయక్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు పిట్టల తిరుమల్, పాపిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చిట్టి, చంద్రకళ, కలమ్మ, కో అప్షన్ మెంబర్ రహీం, గ్రామ పార్టీ అధ్యక్షులు నాగెండ్ల భాస్కర్‌రెడ్డి, కేతావత్ నాగేష్‌నాయక్, భద్రి, సాలయ్య, శ్రీను, గోపి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్, బిజెపికి షాక్, బిఆర్ఎస్‌లో చేరికలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 3 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ ఎమె మ్లే య్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మేళ్లచెరువు మండలం మరియుపాలకీడు మండలానికి చెందిన బిజెపి నాయకులు, మాజీ జడ్‌పిటిసి ఎం.పద్మారెడ్డి, గోపిరెడ్డి, పల్లె కోటమ్మ, ధరావత్ బాల్సన్‌నాయక్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రేగులగడ్డతండా నుంచి 30 కుటుంబాలు, మేళ్లచెరువు మండల కాం గ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడు తూ నియోజకవర్గంలో ఎప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించే వ్యక్తిగా ప్రజలు ఆదరిస్తున్నారని మరోసారి ఓటుతో ఆ ప్రేమను చాటి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి వల్లనే ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్య క్రమంలో జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, నవీన్‌నాయక్, కడియం వెంకటరెడ్డి, నగేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వార్త



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన వాంకునావత్ చెన్న నాయక్

*నేరేడుగుమ్మ 03 ప్రభాతవార్త*



నేరేడుగొమ్ము మండలంలోని కాచరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకునావత్ చెన్న నాయక్ కాంగ్రెస్ పార్టీని వీడి తన అనుచరులు 50 కుటుంబాలతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్ నాయక్, రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి ముందు సంక్షేమం, అభివృద్ధి ఇంటి ముందు అభ్యర్థి ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బిఆర్ఎస్ మెనిఫెస్టో కారు గుర్తుకు ఓటేద్దాం. మన తెలంగాణలో సిఎం కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పాలన కొనసాగిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధీర్‌రెడ్డి, ఎంపిపి పద్మ హనుమనాయక్, మండల పార్టీ అధ్యక్షులు తిరుపతయ్య, మోతిలాల్, జడ్పిటిసి బాలునాయక్, భారత్, లాలు, నాగునాయక్, కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్, వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

*దేవరకొండ (రూరల్) 03 ప్రభాతవార్త*



దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలునాయక్ ఆధ్వర్యంలో అమ్మటోని గూడెం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ మాచర్ల అంజయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ ముక్కుమల్ల వెంకటయ్య గౌడ్, శ్రీరామదాసు లక్ష్మమ్మ కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుక్మారెడ్డి, మైనంపల్లి ఎంపిటిసి గౌతమి రామసింగ్ నాయక్, మడమడక సర్పంచ్ ఆంజనేయులు, మాజీ ఎంపిటిసి సీతయ్య నాయక్, పాండు నాయక్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పులిమామిడి వద్ద స్టాటిక్ సర్వే లైన్స్ టీమును తనిఖీ చేసిన ఎన్నికల వ్యయ పరిశీలకులు

*హాలియా, అక్టోబరు 04, ప్రభాతవార్త:*




కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల వ్యయ పరి శీలకులు ఎం. సతీష్, గురుమూర్తి శు క్రవారం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అర్‌వీ కర్ణన్‌తో కలిసి అనుముల మండల పరిధిలోని పులిమామిడి వద్ద ఏర్పాటు చేసిన స్టాటిక్ సర్వే లైన్స్ టీమ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం. సతీష్, గురుమూర్తి స్టాటిక్ సర్వే లైన్ రిజిస్టర్‌ను పరిశీలించి అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులను అదేశించారు.

# సొంతగూటికి చేరుతున్న నాయకులు

## కొనసాగుతున్న రాజకీయ వసలపర్వం

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో వివిధ పార్టీల నాయకులు గతంలో ఉన్న పార్టీల నుండి తిరిగి తమ సొంత పార్టీలలోకి చెరుతూ ఎన్నికల కోలాహలాన్ని మరింతగా పెంచుతున్నారు.అంచనాలను తారుమారు చేస్తూ అధికార పార్టీకి చెందిన నేతలు రోజురోజు ఆ పార్టీకి రాజీనామాలు చేసి తమ సొంత పార్టీ అయిన కాంగ్రెస్‌లోకి చెరుతూ కొత్త సమీకరణలకు తెరలు తీస్తున్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి పట్టణంలోని వివేరా హోటల్‌లో భువనగిరి పార్లమెంటు సభ్యులు ,నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంల సమక్షంలో నార్కట్‌పల్లి పట్టణం 12వ వార్డు సభ్యులు జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, 8వ వార్డు సభ్యులు అజీజ్‌లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి వారి వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు.వారికి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.మెదటినుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ నుండే గెలుపొందినప్పటికీ గ్రామాభివృద్ధిని కాంక్షిస్తూ బిఆర్ఎస్‌లో చేరిన వారు ఇప్పుడు తిరిగి తమ సొంతగూటికి చేరుకున్నారు.కాంగ్రెస్ నుండి వెళ్ళిన నాయకులు తిరిగి సొంతగూటికి వసలుగా చేరుతుండడంతో పార్టీలో కొత్త జోష్ వస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, సీనియర్ నాయకులు , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, ఎన్ఎస్‌యుఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ రెండవ వార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండోరోజు ప్రచారాన్ని శుక్రవారం ముమ్మరం చేశారు. కారు గుర్తుకు ఓటు వేయాలని 2వ వార్డులో ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ పున్న ధర్మేందర్, అధ్యక్షుడు మైహధన, ఈదులకంటి లింగస్వామి, యూత్ అధ్యక్షుడు మోగుదాల వెంకన్న, మాదగోని ప్రతాప్, మసన్న ఓంకారం, ఇరిగి కుమార్, తదితరులు పాల్గొన్నారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:

చండూరు మండలానికి చెందిన పలువురు బిజెపికి చెందిన ప్రజా ప్రతినిధులు నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడులోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం బిజెపి చండూరు మండల పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారంతోపాటు మండలం లోని గొల్లగూడెం సర్పంచ్ సాపిడి రాములు, ఉడుతలపల్లి సర్పంచ్ కొరిమి అలివేలు, కొండాపురం ఎంపిటిసి చేపూరి యాదయ్య, కస్తాల ఎంపిటిసి నాతాల వనమ్మ వెంకట్‌రెడ్డి, భూతరాజు ఆంజనేయులు, ఉడుతాలపల్లి ఉప సర్పంచ్ తులసయన, బొమ్మరబోయిన సైదులు, మేకల యాదయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కట్ట భిక్షం, బుర్కల ఎలక్షన్, బొమ్మరబోయిన యాదయ్యలు పార్టీలో చేరారు.

## పార్టీ గెలుపుకు పూర్తి కృషి చేస్తా - శివ

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుపుకొరకు తన శాయశక్తులా కృషి చేస్తానని మండల యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుళ్ళ శివ అన్నారు.శుక్రవారం టిపిసిసి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపి నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతుల మీదుగా నియమకపత్రాలను అందుకున్న తరువాత ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంఉంచి అవకాశం ఇచ్చిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, సనియర్ నాయకలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వడ్డె భూపాల్ రెడ్డి, మండల యువజన నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చండూరు మండలం లోని అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, చండూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కోడి గిరిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు అందరూ కృషి చేయాలని అన్నారు.

## బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

నార్కట్‌పల్లి, నవంబర్ 3 ప్రభాతవార్త



నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమని ఆయన అమలు చేసే సంక్షేమ పథకాలతో జరిగే అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే బిఆర్ఎస్‌లోకి వివిధ పార్టీల నేతలు భారీగా చేరుతున్నారని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.శుక్రవారం నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన 50 మంద ఇకాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో ముప్పిడి కృష్ణ, పందుల రాకేష్, మంద చింటు , జీడిమెట్ల మధు, సాయి తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో జిలా్ల గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైన్ షాపును సీజ్ చేసిన ఎక్సైజ్ అధికారులు

నడిగూడెం, నవంబర్ 3 ప్రభాతవార్త:

మండల కేంద్రమైన నడిగూడెంలో సునిత వైన్‌షాపును శుక్రవారం సీజ్ చేసినట్లు కోదాడ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. వైన్ షాపులో తనిఖీలు నిర్వహించగా ఇతర షాపుకు సంబందించిన మద్య సీసాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 90మద్యం సీసాలను వేరే షాపు నుంచి తెచ్చి నిల్వచేయగా తనిఖీలు చేపట్టి సీజ్ చేశామన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపామన్నారు.

# మునుగోడు వార్త

## ఎరువుల డీలర్ల సమావేశం

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలంలోని బంగారిగడ్డ రైతు వేదికనందు మండలంలోని ఎరువుల డీలర్లకు శుకవ్రారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ డీలర్లు అందరూ ఎరువుల చట్టం ప్రకారమే ఎరువుల విక్రయాలు చేయాలని సూచించారు.అదేవిదంగా అమ్మిన వివరాలను వెంటనే ఈ పాస్ మిషన్‌లో క్లియర్ చేయాలని సూచించారు. ఏరోజుకారోజు స్టాక్ రిజిస్టర్‌లను రాయాలని అన్నారు. ఏఈవో రైతుల వద్ద ఉన్న పత్తిలో తేమను చూసే విధానాన్ని పరిశీలించారు.మండలంలోని ఏఈవోల వద్ద మూడు పత్తిలో తేమను చూసే పరికరాలు ఉన్నాయని వాటిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు ఏడిఏ ఎల్లయ్య, చండూరు మండల వ్యవసాయ అధికారిణి రేవతి, ఏఈవోలు కె. నిఖిల్ కుమార్, బి.నాగార్జున, పి. పవన్, అనూష, మౌనిక , శ్రీలేఖ, శోభారాణి, మండలంలోని ఎరువులు డీలర్లు పాల్గొన్నారు.

## మొదటిరోజున మూడు నామినేషన్లు

చండూరు,3నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు మొదటిరోజు శుక్రవారం ముగ్గరు ఇండి ఎండెంట్ అభ్యర్థులు నామి నేషన్‌లు దాఖలు చేసినట్లు మునుగోడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు తెలిపారు. బేర వెంకటేశం, మాదగోని వెంకటేశ్వర్లు, బుష్పాక వెంకటయ్యలు ఇండిపెండెంట్‌గా నామినేషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మర్రిగూడ,3నవంబర్,ప్రభాతవార్త:



మర్రిగూడ మండల కేంద్రంలోని ఆయా పార్టీలనుండి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను వీడి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజి ఎంపిటిసి బాలయ్య, ఉప సర్పంచ్ గొర్రె నర్సింహ, పగడాల యాదయ్య, సిల్వేరు చంద్రయ్య, గొట్టిముక్కల దేవేం దర్, జమల్‌పురి కృష్ణ, రామాచారి, వెంకటపేట చంద్రయ్య, షాబుద్దిన్, పొనుగోటి వేణులతోపాటు 20మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజి సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆమంచల రమేష్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, గ్యార యాదయ్య, పొనుగోడు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కౌటింగ్ కేంద్రం ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

**తిప్పర్తి, నవంబర్ 03, ప్రభాతవార్త :** శాసనసభ సాధారణ ఎన్నికల కౌటింగ్ కేంద్రం ఏర్పాటుకు తిప్పర్తి మండలం అనిశెట్టిదుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ గోదాంలో జరుగుతున్న పనులు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలో అన్ని ఆరు నియోజకవర్గాలకు కౌంటింగ్ హాల్,స్ట్రాంగ్ రూమ్ పనులను పరిశీలించారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. కౌంటింగ్ హాల్‌లో బారి కెడింగ్ ఏర్పాటుపై సూచనలు చేశారు. అగ్ని మాపక శాఖ ప్రమాదాలరక్షణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ అనంతరం నియోజకవర్గాల వారిగా ఇవిఎంల భద్రపర్చడానికి స్ట్రాంగ్‌రూమ్‌లవద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని స్ట్రాంగ్ రూమ్ వద్ద పోలీస్ భద్రతా ఉండాలని సూచించారు. వర్షం పడితే లీకేజీ లేకుండా స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి టేబుల్, పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ఏర్పాటుపై సూచనలు చేశారు. గోదాం కౌంటింగ్ హాల్‌లో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గోడలకు కలరింగిచేసి ఈనెల 8లోగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌తో పంచాయతీ రాజ్ ఎస్.ఈ తిరుపతయ్య, సర్వేలాండ్ రికార్డ్సు ఏడి శ్రీనివాస్‌లు, పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, డియం నాగేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**భువనగిరి ప్రభాతవార్త :** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభమైందని, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలో ఆయన మీడియా సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందిన, వచ్చిన నామినేషన్లు 13వ తేదీన పరిశీలించడం జరుగుతుందని, ఈనెల 15వ తేదీన అభ్యర్థులు ఉపసంహారణ చేసుకోవాలనుకుంటే చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన భువనగిరి, ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో హెల్స్ డెస్క్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, క్షేత్రస్థాయిలో బృందాలు నిఘా నిర్వహిస్తున్నాయని, ప్రజలు 1950 టోల్‌ఫ్రీ నెంబరు



లేదా సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు



### కాంగ్రెస్‌తోనే సంక్షేమం సాధ్యం
### రానున్న ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలి
### కాంగ్రెస్ నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం

**చిట్యాల రూరల్,నవంబర్ 03, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే పేద, మధ్యతరగతి ప్రజలసంక్షేమం సాధ్యమవుతుందని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కాంగ్రెస్ నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని పిట్టంపల్లి, పేరేపల్లి, ఏపూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ గ్యారెంటీ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు మహిళల కోలాటం నృత్యాలతో పార్టీ శ్రేణులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు తిలకం పెట్టి మంగళ హారతులు పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తుందని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థి తాను చేసిన అభివృద్ధి చెప్పకుండా తనతో పాటు కోమటిరెడ్డి సోదరులు, నేతి విద్యాసాగర్‌లతో పాటు పలువురు నాయకులపై ఎలాంటి ఆధారాలు లేకుండా అసత్య ప్రచారాన్ని చేస్తున్నారన్నారు. అభివృద్ధికోసం పార్టీ మారినా అని చెప్పుకునే అధికార పార్టీ అభ్యర్థి నాలుగేండ్లలో చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రజల ముందుంచాలన్నారు. కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులను ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయని మరీ బిఆర్ఎస్ ప్రభుత్వంలో కట్టిన ప్రాజెక్టులు అప్పుడే కుంగిపోవడం ఏంటి అని ప్రశ్నించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చెయ్యి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి వీరేశంకాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పేరేపల్లి గ్రామంలో 11 గంటల 26 నిమిషాలకు ఆయన నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ఈకార్యక్రమంలో టిపిసిసి నాయకుడు పున్న కైలాష్ నేత, మండల సర్పంచులు ఫోరం అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ,సర్పంచులు జనగాం రవీందర్ గౌడ్, దేశబోయిన మల్లమ్మపాపయ్య, మాజీ సర్పంచులు తాటి సరోజన రవీందర్, గడకారి సైదులు, నర్రా మోహన్‌రెడ్డి, నారగోని దుర్గయ్య, ఉపసర్పంచ్ సుర్వి లింగస్వామి గౌడ్, నాయకులు ఆవులయాదయ్య, బట్టు అయిలేష్, తాటి ధనుంజయ,కృష్ణ, భూపాల్‌రెడ్డి, అదెద్ల లింగారెడ్డి, మేడి కృష్ణయ్య, తాటి సురేష్, నమ్ముల విజయ్ కుమార్, దుబ్బ కుమారస్వామి, లింగస్వామి, దోర్నాల రామచంద్రం, రాచమల్ల జానయ్య, మునుకుంట్ల నవీన్, బండ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.





## మంత్రి జగదీష్‌రెడ్డి కాన్వాయ్ తనిఖీ



**సూర్యాపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలను నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి కాన్వాయ్‌ని సూర్యాపేట సమీపంలోని విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై చెక్ పోస్టు వద్ద శుక్రవారం పోలీసులు తనికీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి పోలీసులకు మంత్రి జగదీష్‌రెడ్డి పూర్తిగా సహకరించారు. మంత్రి వాహనంతో పాటు ఆయన వెంట ఉన్న ఇతర వాహనాలను సైతం పోలీసులు చెక్ చేశారు. కారులోని డాష్ బోర్డులను సైతం క్షుణ్ణంగా తనిఖీ చేసి డబ్బు ఉందా అంటూ ఆరా తీశారు. తమ వాహనం మొత్తం, వెంట ఉండి మరీ, పోలీసులకు చూపించారు. వాహన తనికీ అనంతరం మంత్రికి అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

## మొదటి రోజు ఒక్క నామినేషన్ దాఖలు



**నిడమనూరు, నవంబరు 03, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం మొదటి రోజున ఒక్క ఇండిపెండెంట్ అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసినట్లు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్ తెలిపారు. ఈ ఒక్క నామినేషన్ ఇండిపెండెంట్ అభ్యర్థి గాదె సైదిరెడ్డి దాఖలు చేశారు.

## రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్



**నిడమనూరు, నవంబరు 03, ప్రభాతవార్త :** నిడమనూరులో నాగార్జునసాగర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ పరిశీలించారు. అనంతరం అక్కడి సౌకర్యాలను రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరా, బందోబస్తు, అడిటింగ్ అకౌంట్ల గురించి తెలుసుకున్నారు. వీరి వెంట ఎక్స పెండేచర్ అబ్జెర్వర్ డిఎం ని ంజె, రిటర్నింగ్ అధికారి జె. శ్రీనివాస్, తహసీల్దార్ కృష్ణయ్య, రాజిరెడ్డి, సందీప్ తదితరులు ఉన్నారు.